
నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 10, జూన్ 2025 | 16 పేజీలు




## మహిళలను కోటీశ్వరులుగా చేసే లక్ష్యంతో పని చేయాలి

ఇందిరా మహిళా శక్తి సీఎం ఫ్లాగ్ షిప్

తెలంగాణ రైజింగ్ 2047 సాకారం చేయాలి

మహిళా సంఘాలతో సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించాలి : మంత్రి సీతక్క

2లో...



# లాభాల బాటలో.. ఆర్టీసీ

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్

2వ పేజీలో..

నూతన సంస్కరణలతో ముందుకు

సూర్యాపేట డిపోకు 79 ఎలక్ట్రిక్ బస్సులు మంజూరు

ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సుల కొనుగోలు

తెలంగాణకే తలమానికం మహాలక్ష్మి పథకం

నెలకు 330 కోట్లు ఆర్టీసీకి చెల్లిస్తున్న ప్రభుత్వం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)
మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ లాభాల బాటలో కొనసాగుతుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. సోమవారం సూర్యాపేట బస్ డిపో నందు ఎలక్ట్రిక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్లతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ కాలుష్యం నుండి

# దళిత బంధు నిధులపై.. రాజకీయ క్రీనీడ

## లబ్ధిదారుల ఖాతాల్లోనే మూలుగుతున్న రూ.కోట్ల నిధులు

ప్రొసిడింగ్ ఇవ్వకుండా జాప్యం చేస్తున్న అధికారులు

నేతల ఒత్తిడితోనే నిలుపుదల చేసినట్లు సమాచారం

ఉసురుమంటున్న దళిత బంధు లబ్ధిదారులు

నిధులు జమ అయినా డ్రా చేసుకోలేని దుస్థితి

ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమౌతున్న దళిత కుటుంబాలు

భువనగిరి – ప్రభాతవార్త
దళిత బంధు పథకంపై రాజకీయ క్రీనీడలు కమ్ముకున్నాయి. రాజకీయ ప్రయోజనాలతో దళిత బంధు నిదులను లబ్దిదారులకు చేరడం వల్ల అధికార పార్టీ నేతలు అడ్డుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. దేవుడు వరం ఇచ్చినా.. పూజారి కరునించని చందంగా దళిత బంధు



వివరాలు 2 లో..



16వ పేజీలో..

తిప్పర్తి ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

# మంత్రి కోమటిరెడ్డి

రైతుపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా

# ఇందిర సౌర గిరి జల వికాస పథకం

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త జూన్ 9
విద్యుత్తు వినియోగం లేకుండా, రైతుపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ఇందిర సౌర గిరి జల వికాస పథకం ఉపయోగపడుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.



16వ పేజీలో..

## లాభాల బాటలో నడుస్తున్న ఆర్టీసీ

(మొదటి పేజీ తరువాయి..)

పర్యావరణాన్ని దృష్టిలో పెట్టుకొన్ని వాతావరణంను కాపాడుకుంటూ ఆర్టీసీ సంస్థ ముందుకు వెళ్తుందని పొన్నం ప్రభాకర్ రవాణా శాఖ మంత్రి అయినప్పటినుండి ఆర్టిసి లో సమూల మార్పులు తెచ్చి అనేక సంస్కరణలతో ముందుకు వెళ్ళటం శుభ పరిణామం అని తెలిపారు. గతంలో సామాన్యుడి అవసరాలు తీర్చేందుకు ఆర్టీసీ సంస్థ ఎంతగానో కృషి చేసింది కానీ లాభాలు లేకుండా ఎప్పుడూ నష్టాల బాటలో కొనసాగిందని కానీ ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఆర్టీసీ అనే ప్రభుత్వ సంస్థను కాపాడుకునేందుకు, ఆర్థికంగా నిలబెట్టేందుకు తగు చర్యలతో ముందుకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. పాత బస్సులను, డీజిల్ బస్సులను పక్కకి పెట్టి ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా వాతావరణాన్ని కాపాడుకుంటూ ప్రజలకు సేవ చేసేందుకు సూర్యాపేట డిపోకు 79 ఎలక్ట్రికల్ బస్సులు మంజూరైనాయని వాటిలో ఈరోజు 45 ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాష్ట్ర రాజధాని, ఔటర్ రింగ్ రోడ్ లోపల, హైదరాబాద్ అనే మహానగరంలో వాతావరణ ఆహ్లాదకరంగా ఉండేందుకు 2800 ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటుచేసి సామాన్యులకు రవాణా అవసరాలు తీరుస్తూ వాతావరణాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్తుందని అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని ఆడపడుచులు అందరు ఆర్టీసీ బస్సుల ద్వారా రాష్ట్రము లో ఎక్కడి నుంచి ఎక్కడికైనా వెళ్లేందుకు ఉచితంగా తీసుకెళ్లడం జరుగుతుందని ఇప్పటివరకు 182 కోట్ల జీరో టికెట్లు జారీ చేశామని వాటి ద్వారా తెలంగాణ ఆడపడుచులు 6088 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారని సదరు డబ్బులు ప్రభుత్వం ఆర్టీసీకి నేరుగా జమ చేయడం జరిగిందని దీంతో నేడు ఆర్టీసీ ఆర్థికంగా నిలదొక్కుకొని పూర్తి సామర్థ్యంతో రాష్ట్రమంతా బస్సులు నడుస్తున్నాయని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రభుత్వ సంస్థలను కాపాడేందుకు మారుతున్న మార్పులను అప్డేట్ చేసుకుంటూ భవిష్యత్ తరాలకు అందించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రాష్ట్ర రవాణా, బి సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ చుట్టూ సూర్యాపేట నడుమ నల్గొండ అంటూ తెలంగాణ సాయుధ పోరాటం గుర్తు చేసుకుంటూ ప్రజాప్రభుత్వం లో మారుతున్న కాలానికి అనుగుణంగా, కార్మికుల సంక్షేమం కోరుకుంటూ నేడు సూర్యాపేట డిపో నుండి హైదరాబాద్, నల్గొండ, ఖమ్మం, వరంగల్, కోదాడ లాంటి ప్రాంతాలకి వాతావరణంను కాపాడుకుంటూ 79 ఎలక్ట్రికల్ బస్ లు మంజూరు చేయటం జరిగిందని వాటిలో నేడు 45 ఎలక్ట్రికల్ బస్ లు ప్రారంభం చేయటం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్, నిజామాబాద్ లో ఎలక్ట్రికల్ బస్ లు నడుస్తున్నాయని త్వరలో నల్గొండ లో కూడా ఎలక్ట్రికల్ ఛార్జింగ్ పాయింట్ ఏర్పాటు చేసి బస్ లు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు పుట్టింటికి ,పుణ్య క్షేత్రాలకి ఉచితంగా ఆర్టీసీ ద్వారా ప్రయాణిస్తున్నారని అన్నారు. ఇందుకు గాను ప్రతి నెల 300 నుంచి 350 కోట్ల రూపాయలు ఆర్టీసీకి ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇస్తున్నారని తెలిపారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా కార్మికుల సంక్షేమం, భవిష్య నిధి, నూతన బస్సులు, కారుణ్య నియామకాలు ఇస్తున్నామని తెలిపారు. గత 10 సంవత్సరాలు ఒక్క నూతన బస్సు గాని, కొత్త ఉద్యోగం గానీ ఇవ్వకుండా ఆర్టీసీని నష్టాల ఊబిలో కురుకొనిపోయేలా చేశారని ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి వేలాది కొత్త బస్సులు, ఉద్యోగాలు నియమించటం జరిగిందని అన్నారు. ఆర్టీసీని పరిరక్షించుకుంటూ గ్రామాలకు రవాణా వ్యవస్థ చేరుకునేలా భవిష్యత్తులో కొత్త బస్సులు కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటివరకు 182 కోట్ల మంది మహిళలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణం చేశారని అన్నారు. మహిళలకు ఉచిత ప్రయాణము ఎంతో సౌకర్యంగా ఉందన్నారు. పిఎఫ్, సిసిఎస్ బకాయిలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ప్రజల అవసరాలకు తగ్గట్లు నూతన బస్సులను కొనుగోలు చేస్తున్నామని అన్ని మండలాలు జిల్లాలకు, జిల్లాల నుండి రాజధానికి బస్సులు కనెక్ట్ చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కాలుష్యం నుండి వాతావరణాన్ని కాపాడుకునేందుకు కాలుష్య రహిత ఎలక్ట్రిక్ బస్సులను ఏర్పాటు చేస్తుందని, మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచితంగా సేవలు అందించి ఆర్థికంగా ఆడబిడ్డలకు అండగా ప్రభుత్వం ఉంటుందని అన్నారు. దేశానికే తలమానికం మహాలక్ష్మి పథకం అన్నారు. ఈ పథకం అమలుతో బస్సుల వినియోగ ము అధికమైందని దీంతో బస్సుల సంఖ్యను పెంచామన్నారు. నేడు ఆర్టీసీ ప్రజలకు మంచి సేవలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, ఎస్పి నరసింహ, ఎమ్మెల్యే లు నలమాద పద్మావతి రెడ్డి, మందుల సామేల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ చెవిటి వెంకన్న యాదవ్ సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డి వైస్ చైర్మన్ శ్రీనివాస్, ఎక్స్ క్యూటివ్ డైరెక్టర్లు ఉపేష ఖాన్, వెంకన్న, జేబీఎం సంస్థ ప్రతినిధి ప్రభాకర్, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులుగా చేసే లక్ష్యంతో పని చేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో కలెక్టర్లు పనిచేయాలని తెలంగాణ రైజింగ్ 2047 సాకారం కావాలంటే మహిళా సంఘాలను బలోపేతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారము కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆమె మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఫ్లాగ్ షిప్ కార్యక్రమం అన్నారు. మహిళా సంఘాలతో సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించేలా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి పేర్కొన్నారు. సోలార్ ప్లాంట్లు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసేందుకు కావలసిన స్థలాలను వెంటనే గుర్తించి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆమె కలెక్టర్లను ఆదేశించారు. అక్టోబర్ 2న సోలార్ ప్లాంట్లు ప్రారంభించే లక్ష్యంతో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ మేరకు జిల్లాల వారీగా సోలార్ ఇన్స్టాలేషన్ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నట్లు పేర్కొన్నారు. సదరు కంపెనీలతో సమన్వయం చేసుకొని సోలార్ ప్లాంట్స్ పనులు ప్రారంభించేలా చూడాలన్నారు. 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను నవంబర్ లోపు పూర్తి గావించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ మేరకు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగము అధికారులతో సమన్వయం చేసుకొని పనులను వేగవంతం చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు అంగన్వాడీ కేంద్రాలకు పేద పిల్లలు చదువుకునే నిమిత్తము వస్తున్నందున బలోపేతంపై దృష్టి సారించాలన్నారు. వాటి ప్రాముఖ్యతను కూడా గుర్తించి కలెక్టర్లు పనిచేయాలన్నారు. సర్కారు బడులు, అంగన్వాడీలు అభివృద్ధి బాటలో పయనిస్తేనే తెలంగాణ రాష్ట్రం బాగుంటుందన్నారు. వాటి అభివృద్ధి ప్రభావం తెలంగాణ భవిష్యత్తుపై ఉందన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రభుత్వ బడుల్లో చదువుకుంటున్న విద్యార్థులకు యూనిఫామ్స్ మహిళా సంఘాలతో స్టిచ్చింగ్ చేయిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 90!! యూనిఫామ్ కుట్టే పనులు పూర్తి అయ్యాయన్నారు. వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు పున ప్రారంభం నాటికి యూనిఫామ్ విద్యార్థులకు అందజేయనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. గతంలో పాఠశాలలు ప్రారంభించిన తర్వాత ఆరు మాసాలకు యూనిఫామ్ అందించేవారని కాంగ్రెస్ ప్రభుత్వంలో పాఠశాలలు పున ప్రారంభం నాటికి యూనిఫామ్ విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. మహిళా సంఘాలకు యూనిఫామ్ కుట్టే బాధ్యతలు అప్పజెప్పడంతో తొందరగా పూర్తి అయినట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలు ఈనెల 11న పున ప్రారంభం అవుతాయన్నారు. ఈ మేరకు కలెక్టర్లు తనిఖీలు చేయాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల నిర్వహణను పరిశీలించాలన్నారు. మొదటిసారిగా రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాలకు వేసవి సెలవులు ప్రకటించినందున భవనాలను క్షేత్రస్థాయి సిబ్బందితో పరిశీలన చేయించా లన్నారు. భవనాలను శుభ్రం చేసి చిన్నారులను కేంద్రాలకు రప్పించాలన్నారు. కేంద్రాల్లో చిన్నారులు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రాలను తయారు చేయాలన్నారు. పోటీ తత్వంలో ముందు వరుసలో నిలవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు తాగునీరు విద్యుత్తు మరుగుదొడ్ల సౌకర్యం కల్పించాలన్నారు. ఈనెల 11 నుంచి ప్రారంభించే అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాల న్నారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనా ల్లోకి మార్చాలన్నారు. త్వరలో రాష్ట్రంలో కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. భవనాల నిర్మాణానికి కావలసిన స్థలాలను సేకరించాలన్నారు. మహిళా స్వయం సహాయక బృందాల్లో కొత్త సభ్యులను చేర్పించాలన్నారు. అత్యంత పేదరికంలో ఉన్న వారు మారుమూల ప్రాంత మహిళలు ఎస్టీ మహిళలు ఎస్ హెచ్ జి లలోతక్కువగా ఉన్నా రన్నారు. ఎక్కువమందిని సంఘాలలో చేర్పించాలన్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల చేతిలో పేద మహిళలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో అర్హులైన మహిళలంతా ఎస్ హెచ్ జిలో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకో వాలన్నారు. గ్రామపంచాయతీల వారిగా సమీక్షలు నిర్వహించి కొత్త సభ్యులను చేర్పించా లన్నారు. వారిని గ్రూపులుగా విభజించి వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని తద్వారా వారి ఆర్థిక సాధికారతకు కృషి చేయాలన్నారు. దివ్యాంగుల ధ్రువీకరణ పత్రాల కోసం 38 ఆసుపత్రుల్లో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సకాలంలో దివ్యాంగులకు ధృవీకరణ పత్రాలు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. బాల భరోసా పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెడు తున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు అన్ని రకాల వైద్య పరీక్షలు చేయించనున్నట్లు పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఉంటే అవసరమైన సర్జరీలు ఉచితంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ రాంబాబు, డి డబ్ల్యు ఓ నరసింహారావు, డి ఆర్ డి ఓ అప్పారావు, మాధవి పాల్గొన్నారు.

# దళిత బంధు నిదులపై రాజకీయ క్రీనీడ

(మొదటి పేజీ తరువాయి..)



లబ్దిదారుల పరిస్థితి నెలకొంది. గత ప్రభుత్వం తమ అనూహ్యులకే దళిత బంధు నిధులు మంజూరు చేసిందన్న సాకుతోనే నిధుల విడుదల ప్రొసీడింగ్స్‌కు అడ్డుపడుతున్నట్లు సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పథకంలోని మార్గదర్శకాలను పాటించి యూనిట్లను గ్రౌండింగ్ చేసుకున్న లబ్దిదారులకు దళిత బంధు నిధులు అందకుండా మోకాళ్లు అడ్డుతున్నారు. దీంతో రూ.కోట్ల దళిత బంధు నిధులు లబ్దిదారుల ఖాతాల్లోనే మూలుగుతున్నాయి. వాస్తవంగా దళితుల జీవితాల్లో వెలుగులు నింపాలన్న బృహత్కర పథకంకు గత ఏడళ్ల కింద దళిత బంధు పథకానికి పచ్చ జెండా ఊపింది. ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని తుర్కపల్లి మండలి మండలం వాసాలమర్రి గ్రామాన్ని నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు దళిత బంధు పథకం కింద 2021, ఆగస్టు 5న 76 కుటుంబాలకు రూ.7.10 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఈ సందర్భంగా కొంత మంది లబ్దిదారులకు పూర్తి స్థాయిలో నిధులు వారి ఖాతాల్లో జమ అయినప్పటికీ మరికొంత మందికి నిధులు అందాల్సి ఉంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోనే మొదటి విడత మోత్కూర్ మండలం, సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలాలను ఎంపిక చేసుకుని లబ్దిదారుల ఎంపిక స్థానిక ఎమ్మెల్యేలు ప్రత్యేక చొరవ చూపారు. రాష్ట్ర వ్యాప్తంగా దళిత బంధు కింద 9937 మంది లబ్దిదారులకు కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కాగా నేటికీ మొదటి విడతలోనే గ్రౌండింగ్ అయి లబ్దిదారుల ఖాతాల్లో నిల్వ ఉన్న రూ.324.75 కోట్ల నిధులను విడుదల చేయాలని జనవరి 28, 2025న రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. రెండో విడత మంజూరు అయిన 471 మంది లబ్దిదారుల ఖాతాల్లో ఉన్న మరో రూ.9.88 కోట్ల నిధులను సైతం దళిత బంధు మార్గదర్శకాలను పాటించి గత అసెంబ్లీ ఎన్నికల ముందు ఎన్నికల కోడ్ నిబంధనల మేరకు నిల్పిపోయిన నిధులను విడుదల చేయాలంటూ ప్రత్యేక ఉత్తర్వులు జారీ అయ్యి ఐదు మాసాలు గడిచిపోతున్నా నేటికీ అధికారులు క్షేత్ర స్థాయిలో యూనిట్ల గ్రౌండింగ్ వైపు అడుగులు వేయలేకపోతుండటంతో రూ.కోట్ల దళిత బంధు నిధులు లబ్దిదారుల ఖాతాల్లోనే మూలుగుతున్నాయి. నిధులు జమ అయినా డ్రా చేసుకోలేని దుస్థితిలో దళిత బంధు కింద ఎంపికైన లబ్దిదారులు నిత్యం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. అయినా వారి గోస పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. ఇదిలా ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో దళిత బంధు రెండో విడతలో 254 మందికి సంబంధించిన రూ.7.62 కోట్లు, సూర్యాపేట జిల్లాలో 58 మందికి సంబంధించిన రూ.1.16 కోట్ల నిధులు లబ్దిదారుల నిధులు బ్యాంకుల్లోనే మూలుగుతున్నాయి. ఇదే పరిస్థితి మరో ఆరు జిల్లాల్లో నెలకొంది. దళిత బంధు పెండింగ్ చెల్లింపులపై రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల ఆర్థిక సహకార సంస్థ గత కొంత కాలంగా తర్జన భర్జన చేసి దళిత బంధు పథకంలో రెండో విడుతలో ఎంపికైన పలువురి లబ్దిదారులకు పూర్తి స్థాయిలో ఆర్థిక సహాయం అందజేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ అయినా క్షేత్ర స్థాయిలో పురోభివృద్ధి కన్పించడం లేదు. ఎన్నికల కోడ్ ముగిసినా లబ్దిదారుల ఖాతాల్లో ములుగుతున్న నిధులను విడుదల చేయలేకపోతుండటంతో సంబంధిత అధికారుల పనితీరు పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి దళితుల అభ్యున్నతి కోసం రూపొందించిన దళిత బంధు పథకం నిధులు ఉండీ గ్రౌండింగ్‌కు నోచుకోకుండా పోతుండటంతో దళిత సామాజిక వర్గానికి చెందిన బాధిత కుటుంబాలు త్వరలోనే జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలను ముట్టడించేందుకు సమాయత్తం అవుతున్నాయి.

# అసమానతలు లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా ఎమ్మార్పీఎస్ అడుగులు

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 9:*



పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నిర్ణయం మేరకు ఎమ్మార్పీఎస్ భవిష్యత్ ప్రయాణం అంతా అసమానతలు లేని సమాజ నిర్మాణమే ధ్యేయంగా ముందుకు సాగుదామని ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు కొమిరె స్వామి మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష ్యంగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఏర్పడిన ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లుగా మాదిగ జాతి యావత్తును చైతన్యం చేసి సమాజ మద్దతును కూడగట్టి అవిశ్రాంతంగా రాజీలేని పోరాటాలు చేసి విజయాన్ని సాధించిందని ఉద్యమ ప్రస్థానాన్ని గుర్తు చేశారు. ఈ పోరాటం మందకృష్ణ మాదిగ మొక్కవోని ఆత్మస్థైర్య, పటిష్ట నాయకృత్వ వల్లే సాధ్యపడిందని కొనియాడారు. మంద కృష్ణ మాదిగ మాదిగ జాతికి అందించిన ఈ విజయానికి జాతి యావత్తు ఆయనకు రుణపడి ఉంటుందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ సాధించిన ఈ విజయంలో మాదిగ అమరుల ప్రాణ త్యాగాలు, ఎమ్మార్పీఎస్ నాయకుల వెలకట్టలేని నిజాయితీతో కూడిన శ్రమ, సమాజ అండదండలు ప్రముఖంగా నిలుస్తాయని అన్నారు. ఉద్యమ ప్రారంభం నుండి నేటి వరకు అన్ని సందర్భాలలో ఉద్యమానికి అండగా నిలబడిన సమాజం రుణం తీర్చుకునే దిశగా భవిష్యత్తు ఎమ్మార్పీఎస్ ప్రయాణం అంతా అన్ని వర్గాల ప్రజల సమస్యలనే ఎజెండాగా అసమానతలు లేని సమాజం నిర్మాణం వైపు ఉంటుందని స్పష్టం చేశారు. దానికోసం ఎమ్మార్పీఎస్ ను సంస్థాగతంగా బలోపేతం చేయాలని అదేవిధంగా జులై 7 ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ గ్రామాన అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని జండా ఆవిష్కరణను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి జిల్లా సమన్వయకర్త జానకి రామయ్య చౌదరి, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు తరి ఏడుకొండలు మాదిగ, దున్న ఈదయ్య మాదిగ, మేడి సైదులు మాదిగ, కేతపల్లి కళ్యాణ్ మాదిగ, రేపాక నరసింహా మాదిగ, మారపాక గిరి మాదిగ, మడుపు శ్రీకాంత్ మాదిగ, మడుపు విజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ బాలికల నూతన పాఠశాల భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీ


*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త జూన్ 09:*



మండల కేంద్రంలోని సుమారు 3.35 కోట్ల వ్యయం తో 2021లో ప్రారంభించిన కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల మరియు కళాశాల భవనం నిర్మాణం పూర్తికావడంతో సోమవారం నాగార్జున సాగర్ శ్యాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి నల్గొండ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటి రెడ్డి లు కలిసి కళాశాల భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన మండల కేంద్రంకి గత ప్రభుత్వం పాఠశాల మంజూరు అవ్వగా అద్దె భవనం లో ఎనిమిది సంవత్సరాల పాటు అనేక ఒడుద్దుడుగులని ఎదురకొంటూ అరకొర వసతులతో కాలం గడిపి నేడు సొంత భవనం ప్రారంభించికోవడం ఆనందకరం అన్నారు అదేవిధంగా అద్దె భవనం లో ఉండి అరకొర వసతులతో సతమతమైన చదువు లో ఉత్తమ ఫలితాలు సాధించడం అద్భుతం అన్నారు. మండల కేంద్రంలో అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయంలు ఒకే దగ్గర ఉండేలా నిర్మాణానికి స్థల సేకరణ త్వరలో జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కల్సని చంద్రశేఖర్ శాగం రాఘవరెడ్డి మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్ వెంకట్ రెడ్డి నాగిరెడ్డి పసుపులేటి కృష్ణ పిట్టల కృష్ణ తహసీల్దార్ అనీల్ ఏఈ లస్కర్ ఎం ఈ ఓ శ్రీనివాస్ ఎస్ ఓ కవిత తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగులకు, నిరుపేదలకు నిత్యావసర వస్తువుల ఉచిత పంపిణీ

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 9:*



అనుముల మండలం లోని నాయుడుపాలెం గ్రామం లో సోమవారం స్వర్గీయ మందా రామయ్య, భిక్షమమ్మ ల జ్ఞాపకార్థం వారి కుమారులు సైదులు రావు గౌతమ్, సత్యనారాయణ, రంజిత్ రావు ల సహకారంతో గ్రామంలోని దివ్యాంగులకు, మరియు నిరుపేదలకు ఒక నెలకు సరిపడా పదివేల రూపాయల విలువైన నిత్యావసర వస్తువులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్ మాట్లాడుతూ దివ్యాంగులలో దైవాన్ని చూడాలని, మానవత్వాన్ని చాటి సేవాకార్యక్రమాలు నిర్వహిస్తూ దివ్యాంగులకు నిరుపేదలకు నిత్యావసర వస్తువులు ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత పోలీసు అధికారి యడవెల్లి సోమశంకర్, మందా జయంత్ రామ్, యడవెల్లి దుర్గమ్మ, యడవెల్లి మణితేజ్, కొండా సతీష్, యడవెల్లి రమేష్, దేవిక, సోమమ్మ, ముడావత్ రమేష్, కంచనపల్లి రవీంద్ర, మేగావత్ శంకర్, విజయ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే కుందూరు జై వీర్ రెడ్డి



**పెద్దవూర, జూన్ 9 ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన ఉచిత వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష ్యమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనంను ప్రారంభించి మాట్లాడారు. పెద్దవూర మండలంలో అనేక గ్రామాలు తండాలు ఉన్నాయని నిత్యం ఆరోగ్య సమస్యల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా తమ ప్రభుత్వం దూర దృష్టితో ఆలోచించి కోటి 50 లక్షలు ఖర్చుతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనం నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఇకనుండి ఇక్కడ అన్ని రకాల జలుబు, జ్వరాలు, నార్మల్ డెలివరీలు, పాముకాటు, తేలుకాటు, టీబి కరోనా వంటి కేసులో కూడా ఇక్కడే ఉచితంగా ట్రీట్మెంట్ ప్రజలకు అందించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ వో శ్రీనివాస్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధిలో పట్ల ప్రజల ప్రమోత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి. అబిడి కృష్ణారెడ్డి, గడ్డంపల్లి వినయ్ రెడ్డి, గడ్డం సాగర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పెద్దవూర మండల అధ్యక్షుడు పబ్బు గిరి, బోయ నరేందర్ రెడ్డి, నాయకులు వివిధ గ్రామాల ప్రజలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు

## నేరాలు-దారుణాలు



# కుక్కల దాడిలో కృష్ణజింక మృతి

...జింకల రక్షణకు ప్రత్యేక పార్క్ ఏర్పాటు చేయాలి

...కంచుకట్ల సంపత్



**గట్టుప్పల్,9జూన్.ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా గట్టుప్పల్ మండలం, నామాపురం గ్రామశివారులో విషాధకర ఘటన చోటు చేసుకుంది. కాకుల పెంటవద్ద ఉన్న వ్యవసాయ క్షేత్రంలో ఒక కృష్ణను కుక్కలు వేటాడి చంపిన ఘటన కలకలం రేపింది. వ్యవసాయ పొలాలవద్దకు వచ్చిన కృష్ణ జింకను కుక్కలు వెంటపడి చంపి,వెనుకభాగాన్ని తిన్నాయి. ఈ దృశ్యం అక్కడకు వ్యవసాయ పనులకై వెళుతున్న స్థానిక రైతులు గమనించి,కుక్కలను తరిమేందుకు యత్నించగా,అవి మనుషులపైకూడా దాడికి ఎగరడంతో రైతుల్లో భయాంధోళన కలిగించింది. ఇటీవలికాలంలో జంతువులపై,మనుషలపై కుక్కల దాడులు పెరిగిపోతున్నాయని మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ సీనియర్ నాయకుడు,నామాపురం గ్రామ మాజీ సర్పంచ్ కంచుకట్ల సంపత్ ఆంధోళన వ్యక్తం చేశారు. రెంఎడు మూడు రోజుల వ్యవధిలో ఇలాంటి ఘటనలు జరగడం దురదృష్టకరమని ఆయన మీడియాతో అన్నారు. అటవీశాఖ అధికారులు వెంటనే స్పందించి,ఈ ప్రాంతంలో కృష్ణ జింకలకోసం ప్రత్యేక పార్కు ఏర్పాటు చేయాలని కోరారు. అంతరించిపోతున్న వన్యప్రాణులను కాపాడేందుకు నల్లగొండ జిల్లా కలెక్టర్ ప్రత్యేకదృష్టి సారించి ప్రభుత్వ భూమిని జింకలపార్క్కు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే శునకాల బెడద ఎక్కువైందని,వీటిని పట్టుకొని నియంత్రణలోకి తేవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోరోసిస్ విముక్త పోరాటసమితి రాష్ట్ర కన్వీనర్ భీమనపల్లి రాములు,నామాపురం మాజీ ఉపసర్పంచ్,తదితరులు ఉన్నారు.

# కుక్క దాడికి గాయపడిన బాలుడు

కాలు బాలుడి పై కుక్క దాడి

తీవ్ర గాయాలు

**నేరేడుచర్ల జూన్ 9 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని చింతబండలో రావిరాల మన్విత్ (8) సంవత్సరాల బాలుడిపై కుక్క దాడి చేసి గాయపరచగా తీవ్ర గాయాలయ్యాయి, స్థానికుల వివరాల ప్రకారం చెట్ల ముకుందాపురం గ్రామానికి చెందిన మన్విత్ బంధువుల గృహంలో వివాహానికి రాగా ఆడుకుంటున్న సమయంలో కుక్క దాడి చేయగాకాలుకు తీవ్ర గాయం కాగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకెళ్లగా ప్రాథమిక చికిత్స ను చేసి మెరుగైన చికిత్స కోసం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు వైద్యాధికారి పున్న నాగిని తెలిపారు

# ఎన్ని సార్లు హెచ్చరించినా మారని తీరు

మూగజీవాలకు లేని రక్షణ

వందలాది గోవుల మాంసం మరియు ఎముకల లారీ పట్టివేత



**నార్కట్పల్లి ప్రభాతవార్త జూన్ 9** విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారి 65 పై నార్కట్పల్లి బైపాస్ వద్ద గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి ఆర్చి దగ్గరలో దుర్వాసనతో వెళుతున్న లారీని అనుమానం వచ్చి ఆపి తనిఖీ చేయగా అందులో దాదాపు 500 పైగా గోవులను వధించి మాంసము మరియు ఎముకలను వేరుచేసి, ఆంధ్రప్రదేశ్ లోని తనుకు నుండి హైదరాబాద్ కు తరలిస్తున్న లారీని, (సమాచార హక్కు చట్టం) సమాచార హక్కు ప్రజా చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ బొడ్డు బాబురావు, నార్కట్పల్లి స్థానిక యువకులు , చిట్యాల యువకుల కలిసి లారీని చెక్ చేసి చూడగా అందులో దాదాపు 500 పైగా గోవుల మాంసము ఎముకలను, చూసి నార్కట్పల్లి పోలీసులకు సమాచారం అందించారు. నార్కట్పల్లి పోలీసులు ఇట్టి లారీని సీజ్ చేసి స్టేషన్కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఎన్ని సార్లు ప్రభుత్వం దృష్టికి గోవధపై చట్టాన్ని తేవాలని డిమాండ్ను ఉంచినా ఫలితం లేకపోవడం వల్లనే ఇటువంటి సంఘనలు పునరావృతమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గోమాంసం తరలిస్తున్న వారిపై కఠిన చర్య తీసుకోవాలని నార్కట్పల్లి, పోలీసులను కోరడంతో పాటు విస్తృతంగా వాహనాల తనిఖీలను చేయాలని, ఆ భయం కారణంగా నన్నా గోవధలు ఆగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రారంభానికి సిద్ధమైన మోడల్ ఇల్లు




**నడిగూడెం, జూన్ 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నమూనాఇందిరమ్మఇంటి నిర్మాణాలకు ప్రతి మండల కేంద్రాలలో నిర్మించేందుకు ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసింది. అందులో భాగంగానే నడిగూడెం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో 5 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి ముస్తాబ్ అవుతున్నట్లు హౌసింగ్ ఎఇ జే ఎస్ ఎన్ మూర్తి తెలిపారు. 400 చదరపు అడుగుల్లో ఒక బెడ్ రూమ్, హాలు, కిచెన్, ఎటాచ్డ్ బాత్రూంతో నిర్మాణాలు జరిగాయని, ఎలక్ట్రికల్ ప్లంబింగ్, శానిటేషన్ పనులు జరుగుతున్నాయని తెలిపారు. 9 పిల్లర్లతో పటిష్టమైన నాణ్యత ప్రమాణాలతో పూర్తి చేశామని వివరించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు మండల కేంద్రంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని చూసి అవగాహనతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలని కోరారు. ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణాన్ని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఎండి గౌతమ్ తో పాటు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పరిశీలనకు వచ్చిన సందర్భంగా వారు ఇచ్చిన సూచనల మేరకు పిల్లర్ రూఫింగ్ సిస్టంతో స్లాబ్ పూర్తి చేశామని, వారిచ్చిన సూచనలన్నీటిని పరిగణలోకి తీసుకొని ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్నట్లు వారు వివరించారు.

## కోదాడ



## భూ భారతి రెవెన్యూ సదస్సు సద్వినియోగం చేసుకోవాలి



**మునగాల జూన్ 9 ప్రభాతవార్త**

భూ భారతి రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డిఓ. సూర్యనారాయణ కోరారు. మండల పరిధిలోని కలకోవ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పెండింగ్లో ఉన్న సమస్యలు పరిష్కరించేందుకే భూభారతి అన్నారు. ప్రతి రైతు సమస్యలపై నేరుగా దరఖాస్తుల రూపంలో తమకు అందించి పరిష్కరించుకోవాలన్నారు. ఈనెల 17 వరకు గ్రామాల్లో రెవిన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూభారతిలో 69 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. అనంతరం గ్రామస్తులు ఆర్డీవో సూర్యనారాయణ తాసిల్దార్ రామకృష్ణారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామకృష్ణారెడ్డి ఆర్ఐ రామారావు గ్రామస్తులు గన్న. నరసింహారావు, కొంపెల్లి. వీరబాబు, పనస. విజయ్, పనస .శ్రీను, దొంగరి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో అంగన్వాడి బడిబాట



**మునగాల జూన్ 9 ప్రభాతవార్త**

మునగాల మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ సరిత మాట్లాడుతూ ఐదు సంవత్సరాలలో పిల్లలను తప్పక అంగన్వాడీలో చేర్పించాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీల పటిష్టతకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టిక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తుందన్నారు. పిల్లలకు వారి ఎదుగుదలకు ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధతో అంగన్వాడి టీచర్లు ఆట పాటల ద్వారా విద్యనందిస్తారన్నారు. మన ఊరు మన అంగన్వాడి లో భాగంగా ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జి సంధ్యారాణి, మాణిక్యం, ఎల్లమ్మ, రూప, మణి, కమల తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి



**మోటకొండూర్ జూన్ 9 ప్రభాతవార్త**

మ్తండల కేంద్రంలో జరిగే బొడ్రాయి పండుగ సందర్భంగా పాల్గొనేందుకు వచ్చిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య టిఆర్ఎస్ శ్రేణులు ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు చేయాలని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఎగ్గిరి కృష్ణ, బొట్ల నరసింహ, జివిలికపల్లి వెంకటేష్, బొట్ల పాండు, బొట్ల మహేష్, బాల్ద లింగం, బాల్ద ఐలయ్య, దడిగ మధు, నల్ల జాంగిర్ ,నకీర్త ఉప్పలయ్య, పల్లపు మధు, వంగపల్లి సురేష్, బొట్ల నవీన్, వడ్డబోయిన శీను, బొట్ల ప్రశాంత్, నాంపల్లి బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆకుపాముల లో ఘనంగా గంగమ్మ జాతర



**మునగాల జూన్ 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఆకుపాముల లో శ్రీ గంగమ్మ తల్లి జాతరను సోమవారం యాదవులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద గొల్ల మాజీ సర్పంచ్ లిక్కి రామరాజు యాదవ్, లిక్కి కృష్ణంరాజు యాదవ్ ఆధ్వర్యంలో రెండు రోజుల గా గ్రామంలో పండుగ వాతావరణం నిర్వహించారు. ఇందు లో భాగంగా సోమవారం ఉదయం మహిళలు పెద్ద ఎత్తున బోనాల తో తరలి గంపలతో అమ్మవారికి ఊరేగింపు గా బోనాల తో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మెంబర్ చింతల శ్రీనివాస్, పోతరాజు రాజుల వీరబాబు, గ్రీన్ ఫార్మసిటీ లిక్కి నాగేశ్వరరావు, రాజుల అంజయ్య, లిక్కిరాజు బొలిగోర్ల మట్టయ్య, రాజుల లక్ష్మీ మ్రనారాయణ, రమేష్ బాబు, పోలంపల్లి వీరయ్య, జిల్లా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## వివేక్‌కు అవకాశం కల్పించడం పట్ల హర్షం

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 9 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ మంత్రివర్గంలో మాల సామాజిక వర్గానికి చెందిన విద్యావేత్త, ప్రజానాయకుడు గడ్డం వివేక్ వెంకటస్వామికి అవకాశం కల్పించడం పట్ల సోమవారం నియోజకవర్గ మాల మహానాడు నాయకులు పట్టణంలో సమావేశం నిర్వహించి తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మాల మహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు దగ్గుపాటి బాబూరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి కృషి చేసిన మాల సామాజిక వర్గానికి క్యాబినెట్‌లో అవకాశం కల్పించడం ఎంతో ఆనందాన్ని ఇస్తుందన్నారు. వివేక్ వెంకటస్వామికి ఈ మంత్రి పదవి రావడానికి కృషి చేసిన సహకరించిన సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితోపాటు ఇతర మంత్రులకు పార్టీ రాష్ట్ర నాయకత్వానికి మాల మహానాడు తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పోతుల జ్ఞానయ్య, ఇట్టిమళ్ల బెంజిమన్, ఇట్టిమళ్ల శ్రీనివాస్, గొట్టెముక్కల రాములు, కోలపూడి దయాకర్, చప్పిడి సావిత్రి, దాసరి పున్నయ్య, కామళ్ల రాజు, కోలపూడి కల్యాణ్, కంకణాల పుల్లయ్య, పాశం న రి ్సంహారావు, కమలాకర్, దగ్గుపాటి పెంటయ్య, రంజిత్, దశరధ్ తదితరులు పాల్గొన్నారు.

## 10 నుంచి 12 వరకు సిపిఎం రాజకీయ శిక్షణ తరగతులు

**హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 9 ప్రభాతవార్త**

హుజూర్‌నగర్‌లోని మేళ్లచెరువు రోడ్డులో ఉన్న శ్రీలక్ష్మిఫంక్షన్‌హాల్‌లో ఈనెల 10 నుంచి 12 వరకు సిపిఐఎం పార్టీ జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జరగనున్నాయని వాటిని జయ ప్రదం చేయాలని సి పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నాగారపు పాండు కోరారు. సోమవారం రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని పట్టణంలో ప్రచారం నిర్వహించారు. జిల్లావా ్యప్తంగా పార్టీ జిల్లా, మండల, గ్రామశాఖల ముఖ ్య సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని. ఈ శిక్షణ తరగతులలో సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్ర కమిటి సభ్యులు తమ్మినేని వీరభద్రం, జూలకంటి రంగారెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ

## రూ. 10 వేలు ఆర్థిక సహాయం



**నడిగూడెం, జూన్ 9, ప్రభాతవార్త:**

మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన దార నరసయ్య, చింత గోపయ్య కుటుంబాలకు సోమవారము కాగిత రామచంద్రపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం చైర్మన్ గోసుల రాజేష్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఒక్కొక్క కుటుంబానికి 5000 రూపాయలు అందించారు. మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో తన వంతు సహకారం అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కొత్త ఉపేందర్, పప్పుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే భూ భారతి

**నడిగూడెం, జూన్ 9, ప్రభాతవార్త:**



ఎన్నో ఏళ్ల తరబడి భూ సమస్యలతో బాధపడుతున్న రైతుల భూ సమస్యల ప రి ష్కా ర ం ే ధ్యేయంగా భూ భారతి చట్టంను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రూపొందించిందని కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వేపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ రైతుల తమ భూ సమస్యలపై రెవిన్యూ సదస్సులో దరఖాస్తులు చేసుకొని సమస్యలను పరిష్కారం చేసుకునేందుకు రెవిన్యూ సదస్సులను రైతులు ఉపయోగించుకోవాలని కోరారు. రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు నల మాద ఉత్తమ్ పద్మావతి రెడ్డిలు రైతుల సంక్షేమ ధ్యేయంగా పనిచేస్తున్నారని, నియోజవర్గంలో సమస్యల పరిష్కారం చేస్తూ నిరంతరం నియోజకవర్గ సంక్షేమం కోసం పనిచేస్తున్నారని తెలిపారు. రెవిన్యూ సదస్సులో ఆర్డీవో సూర్యనారాయణ, తహశీల్దార్ సరిత, పంచాయతీ కార్యదర్శి యలకా ఉమారాణి, నడిగూడెం పిఏసిఎస్ మాజీ చైర్మన్ పుట్టా రమేష్, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, రెవిన్యూ సిబ్బంది, పాల్గొన్నారు.

## దరఖాస్తులను ప్రత్యేకంగా స్వీకరించాలి

**నడిగూడెం, జూన్ 9, ప్రభాతవార్త:**



రెవిన్యూ గ్రామాలలో భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవిన్యూ సదస్సులలో దరఖాస్తులు సకాలంలో ఇవ్వలేని రైతుల నుండి దరఖాస్తులను మరుసటి రోజు రెవెన్యూ గ్రామంలో నిర్వహించే రెవిన్యూ సదస్సులో స్వీకరించాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అధికారులను కోరారు. సోమవారం నడిగూడెంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడుతూ రైతులకు సరైన సమాచారం లేకపోవడంతో వారి వారి రెవెన్యూ గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో సకాలంలో దరఖాస్తులు చేసుకోలేకపోయారని, దీంతో చాలామంది రైతులు ఆవేదన చెందుతున్నారని వారి ఆవేదన దృష్టిలో పెట్టుకొని సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని ఆర్డిఓ సూర్యనారాయణకు వినతి పత్రం అందించారు. వినతి పత్రం అందించిన వారిలో సిపిఎం నాయకులు బీరవల్లి సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వన మహోత్సవం శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలి.

*భువనగిరి ,జూన్ 10 ప్రభాతవార్త:*

వన మహోత్సవాన్ని అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. సోమవారం రోజు వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరంలో డి ఎఫ్ ఓ పద్మజా అధ్యక్షత న జరిగిన సమావేశం లో స్థానిక సంస్థ ల జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో 20.531లక్షలు మొక్కలు నాటాలన్నారు. మొత్తం మొక్కలు నాటెందుకు సిద్ధం చేశారని తెలిపారు. డి ఆర్ డి ఏ, అటవీ, అగ్రికల్చర్, హార్టికల్చర్, జిల్లా పంచాయతీ, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, మున్సిపాలిటీ అన్ని శాఖలు సమన్వయం చేసుకుంటూ తమకిచ్చిన లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఎక్సైజ్ శాఖ ఈత వనాలను గుర్తించిన స్థలాలలో పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గాల వారీగా మండలాల వారీగా ఒక రోజు పెద్ద మొత్తంలో మొక్కలు నాటే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి సరిపడే స్థలాలను గుర్తించాలని అధికారులకు



సూచించారు. వర్షాకాలం మొదలైనందున జూలై లోపే మొక్కలు పెద్ద ఎత్తున నాటాలని తెలిపారు .ప్రజలకు ఉపయోగపడే లాంటి మొక్కలను నాటేలా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మొక్కలు నాటిన రోజు నుండి చెట్లకి నీళ్లు పొసేందుకు పాదులు చేయాలనీ, ఎరువు వేయాలని, ప్రతిరోజు నీళ్ల పెట్టాలని, మొక్కలకి చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వర్షాలు కురుస్తున్నప్పుడు మొక్కలు నాటాలని అన్నారు. జిల్లాలోని అన్ని మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి, ఆ ప్రదేశాలు టిజిఎఫ్ ఎంఐ ఎస్ వెబ్ సైట్ లో జియోకోఆర్డినేట్ లతో నమోదు చేయాలని ఆన్నారు. ఈ సమావేశం లో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణా రెడ్డి, సీఈఓ శోభారాణి, డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణ పట్ల హర్షం

*బీబీనగర్, జూన్ 9 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర కేబినెట్లో సామాజిక న్యాయం పాటిస్తూ క్యాబినెట్ విస్తరణ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపు మేరకు మండల కేంద్రంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలను నిఖిల్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మహేష్ కుమార్ గౌడ్, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు సోమవారం పాలాభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ అని బడుగు బలహీన వర్గాల పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదలకు అండగా ఉంటుందని అందరికీ సామాజిక న్యాయం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ అరిగె శ్రీధర్, మాజీ



మండల అధ్యక్షులు పంజాల శ్రీనివాస్ గౌడ్, మండల కమిటీ జనరల్ సెక్రెటరీ ప్రదీప్ గౌడ్, మేడ బోయిన వర్మ, ఎన్ ఎస్ ఏ మండల అధ్యక్షులు దేశం విజయ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్, యువజన నాయకులు నవీన్, దూడల మధు గౌడ్, పంజాల వేణు గౌడ్, సందీప్ గౌడ్, సాయి కిరణ్ గోలను కొండ మహేష్, గోసుకొండ మహేష్, కుమార్, పొట్ట శరత్, టంటం రాజు, నాగరాజు, భరత్ తదితరులు ఉన్నారు.

## భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

*బీబీనగర్, జూన్ 9 ప్రభాతవార్త:*

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి అన్నారు. మండలంలోని రాయరావుపేట జమిలాపేట గ్రామాల్లో సోమవారం జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ భూభారతి చట్టంలోని అంశాలను వివరిస్తూ, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకే





ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తుందని తెలిపారు. రాయరావుపేట గ్రామంలో 9 దరఖాస్తులు, జమీలాపేట గ్రామంలో 11 వచ్చాయి. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్ డి. భగత్, గిర్దవరి లు ప్రియాంక, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ బొర్ర సంతోషా రమేష్, కొమ్మిడి సుభాష్ రెడ్డి, రెవెన్యూశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డెన్మార్క్ ఖిలో "తెలంగాణ సంఘం" అధ్యక్షుడిగా గిలకత్తుల ఉపేందర్ గౌడ్ ఎన్నిక.

*.నూతనకల్.. జూన్ 09 ప్రభాత వార్త.*

.మండల కేంద్రానికి చెందిన గిలకత్తుల ఉపేందర్ గౌడ్ డెన్మార్క్ దేశంలోని తెలంగాణ సంఘం కు అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. కాగా శనివారం నాడు పదవి బాధ్యతలను స్వీకరించినట్లు వారు తెలిపారు. మండల కేంద్రానికి చెందిన గిలకత్తుల చిన్న జీడయ్య (విశ్రాంత ప్రధానోపాధ్యాయులు), తల్లి పద్మ (గృహిణి) ల కుమారుడు. ఉపేందర్ బిసిఏ తెలంగాణలో పూర్తిచేసిన అనంతరం పై చదువుల నిమిత్తం డెన్మార్క్ కు వెళ్లి మాస్టర్స్ పూర్తి చేసి అక్కడే స్థిరపడ్డారు. మాతృభూమిపై ఉన్న అభిమానంతో అక్కడ తెలంగాణ ప్రొఫెషనల్స్ అందరినీ ఏకం చేసి ఒక సంఘం స్థాపించారు. ప్రస్తుతం ఆ సంఘానికి ఉపేందర్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం గమనార్హం. ఈ సందర్భంగా అధ్యక్షుడు గిలకత్తుల ఉపేందర్ మాట్లాడుతూ ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి, ఎంతో దూరం నుంచి డెన్మార్క్ దేశానికి వచ్చిన మనమంతా ఏకం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఐక్యంగా ఉన్నట్లయితే ఎంత పెద్ద పనినైనా సాధించుకోగలుగుతామని, అనైక్యతతో ఉంటే అబాసపాలవుతామని వివరించారు. అందుకోసం మనం ఐక్యంగా



ఉండాలని కొత్తగా ఎన్నికైన టిఏడి (తెలంగాణ అసోసియేట్ ఆఫ్ డెన్మార్క్) ఎగ్జిక్యూటివ్ బోర్డ్ శనివారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసిందని తెలియజేయడానికి తాను ఎంతగానో సంతోషిస్తున్నానని, ఈ సందర్భంగా ఎన్నికల కమిటీ నిర్వహించిన కార్యకలాపాలకు నాయకత్వం ఇచ్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి వచ్చిన ప్రతి సభ్యుడికి తనకు తోచినంత సహాయ సహకారాలు అందించదానికి తాను, తమ బోర్డు సభ్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కేసుని సురేందర్, విజయ్ మోహన్ గోపి సెక్రెటరీ ట్రెజరర్, ఈశ్వర్ ఇమ్మడి టెక్నికల్ మేనేజర్, పవన్ కుమార్ బోర్డు సభ్యులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పరమేష్ మృతి పట్ల చలమల్ల దిగ్భ్రాంతి

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 9 ప్రభాతవార్త*

సంస్థాన్‌నారాయణపురం మండలం గుజ్జ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త ఎర్ర పరమేష్ మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు చల్లమల్ల కృష్ణారెడ్డి దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మృతదేహంపై పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అంత్యక్రియల నిమిత్తం సమకూర్చిన రూ.10 వేలను అందజేశారు. ఆడ బిడ్డలకు భరోసా మరో రూ.లక్ష ప్రకటించారు. వారి చదువులకు అయ్యే ఖర్చులను తానే సమకూర్చుతానని ఆ కుటుంబానికి కృష్ణారెడ్డి అండగా నిల్వడం పట్ల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.





## రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

*భువనగిరి రూరల్ జూన్ 9 ప్రభాతవార్త :*



భువనగిరి మండలం సూరెపెల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులను సిసిఎల్ఏ సెక్రటరీ మకరంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన భూభారతి రెవెన్యూ సదస్సుల తీరును పరిశీలించి మాట్లాడుతూ రైతులు వారి సమస్యలకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలకు సంబంధించిన పూర్తి వివరాలతో రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలించి, రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## యాదిరెడ్డికి నివాళులర్పించిన సిపిఐ నాయకులు



*ఆత్మకూరు(ఎం) జూన్ 9 ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో కామ్రేడ్ యాస యాదిరెడ్డి (70) శనివారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందగా వారి పార్థివ దేహనికి సిపిఐ నాయకులు ఎర్ర జెండా కప్పి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగడ సంతాప సానుభూతి తెలియజేస్తూ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ యాస యాదిరెడ్డి నాటి నుంచి నేటి వరకు కమ్యూనిస్టుగానే బతికారు. కమ్యూనిస్టు పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ పార్టీ ఇచ్చిన కార్యక్రమాలకు, ఎన్నికల వేళ పార్టీ అభ్యర్థులకు, పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా నిలిచి వారి గెలుపుకు కృషి చేసే వారని అన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల ముత్యాలు, సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జక్కా దయాకర్ రెడ్డి, బోబ్బల లాల్ రెడ్డి, కసరబోయిన సత్తయ్య, సిపిఐ పార్టీ ఆత్మకూరు శాఖ కార్యదర్శి పంజాల వెంకటేష్, సిపిఐ మండల నాయకులు యాసబుచ్చిరెడ్డి, సుల్తాన్ పురుషోత్తం, మజ్జిగ నరసయ్య, కాంగ్రెస్ నాయకులు దొంతర బోయిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థులు 14వ తేది వరకు దరఖాస్తులను అందజేయాలి

*మేళ్లచెరువు జూన్ 9 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో గల గిరిజన గురుకుల పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరేందుకు గిరిజన విద్యార్థులు ఈనెల 14వ తేది వరకు దరఖాస్తులను అందజేయాలని సోమవారం ప్రిన్సిపాల్ మురళి కోరారు. గిరిజన విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నించేది కమ్యూనిస్టులే :ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం





చింతపల్లి,9జూన్.ప్రభాతవార్త:
ప్రజా సమస్యలపై నిత్యం ప్రభుత్వాలను ప్రశ్నించేది కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అన్నారు.సోమవారం మాల్ వెంకటేశ్వరనగర్‌లో నిర్వహించిన 14వ మండల మహాసభలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కమ్యూనిస్టులను లేకుండా చేయాలనే చర్యలు బహిరంగ రహస్య మని, తమ మొదటి శత్రువు ముస్లింలు,రెండవ శత్రువు క్రైస్తవులు, మూడవ శత్రువు కమ్యూనిస్టులు అంటూ బిజెపి నాయకులు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. మావోయిస్టులను లేకుండా చేయడమే కేంద్రప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.దేశంలో శాంతిభద్రతలు కాపాడకుండా విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ నరమేధాన్ని సృష్టిస్తున్నారన్నారు. 2026మార్చిలోగా మవోయిస్టులను లేకుండా చేస్తామనడం సిగ్గుచేటన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులనుండి బయటకు రావడం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇబ్బందిగా మారిందన్నారు.దీనికితోడు కాంగ్రెస్‌పార్టీ ఎన్నికలముందు అనేక హామీలు ఇచ్చిందని,వాటిని అమలు చేయాలన్నారు.ప్రస్తుతం గ్రామాల్లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మఇళ్లలో ఎలాంటి అవకతవకలు లేకుండా లబ్దిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ కమిటీలతో మంజూరు చేయడంతో అవకతవకలు జరిగాయన్నారు. .ప్రజల సమస్యలకోసం నిరంతరం పోరాడేది కమ్యూనిస్టులే అన్నారు.ఈ సమావేశంలో పార్టీ సభ్యులు పల్ల నర్సింహారెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు, పల్లా దేవేందర్‌రెడ్డి, అంజయ్యనాయక్, కలకొండ కాంతయ్య,ఉజ్జిని యుగేందర్‌రావు,పోలె వెంకటయ్య,ఉజ్జిని అంజల్‌రావు, చెల్లం పాండురంగారావు, కోలుకులపల్లి కొండలు,తదితరులు పాల్గొన్నారు.

**సిపిఐ నూతనకమిటీ ఎన్నిక:**
.మండల కార్యదర్శిగా పోలె వెంకటయ్య,సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్‌రావు,కార్యవర్గ సభ్యులు కొలుకులపల్లి కొండలు,పల్లపు లక్ష్మయ్య, శేఖరచారి, బుచ్చయ్య, శంషుద్దీన్,కూడిదుటి వెంకటయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

**సాదాసీదా వ్యక్తిగా...సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్సీ:**
కమ్యూనిస్టులంటే పేద ప్రజల పక్షాన నిలబడే నాయకులు అని నిరూపించారు ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం.సోమవారం మండల మహాసభకు హాజరైన ఆయన సభ అనంతరం మద్యాహ్నం భోజన విరామ సమయంలో కార్యకర్తలతో కలిసి లైన్‌లో నిలబడి భోజనం చేస్తూ,సాదాసీదాగా వ్యక్తిగా కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పదవులు ఉన్న నాయకులను కలవాలంటే ఈ రోజుల్లో కిందిస్థాయి లీడర్ నుండి వారం రోజుల ముందునుండి పైరవీలు చేసుకోవాల్సిన పరిస్థితి, కానీ ఎమ్మెల్సీ సత్యం ప్రజల సమన్యలను తెలుసుకుంటూ సాదాసీదా వ్యక్తిగా ప్రజల్లో కలిసిపోయి కనిపించారు.

## రోడ్డు భద్రత,మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు



కొండమల్లేపల్లి,9జూన్.ప్రభాతవార్త:
ప్రజలు రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరాలని స్థానిక ఎస్ఐ అజ్మీర రమేష్ అన్నారు.కొండమల్లేమండల కేంద్రంలోని పెండ్లిపాకల ఎక్స్ రోడ్డువద్ద సోమవారం ఎస్పీ శరత్‌చంద్ర ఆదేశానుసారం రోడ్డు భద్రత నియమాలు,ఆల్కహాల్ నిషేధిత మత్తుమందులపై జిల్లా డిటిఆర్బి బృందంవారిచే అవగాహన సదస్సు నిర్వహించి,పోలీసులు ప్రజలకు తగిన సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ యువత ఆల్కహాల్ మత్తులో డ్రైవింగ్ చేస్తే కఠినంగా శిక్షిస్తామని,స్థానిక ప్రజలు,వ్యాపారస్తులు, ఉద్యోగస్తులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు.గంజాయి అక్రమరవాణా చేయడంతోపాటు మత్తు పదార్థాల వినియోగాన్ని ప్రోత్సహించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.యువత మాదక ద్రవ్యాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, ఒక్కసారి వీటికి బానిసైతే జీవితంలో కోలుకోవడం కష్టం అవుతుందని అన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లలో మాదకద్రవ్యాల టెస్టింగ్ కిట్‌లు అందుబాటులో ఉన్నాయని,ప్రతిరోజూ డ్రంక్అండ్ డ్రైవ్ తరహాలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామన్నారు.ఒక్కసారి గంజాయి,మత్తు పదార్థాలు సేవిస్తే 6నెలల వరకు దీని ప్రభావం శరీరంలో ఉంటాయన్నారు. గ్రామాలు,పట్టణాలు, తండాల్లో సైతం నిషేధిత మత్తుపదార్థాలైన గంజాయి, డ్రగ్స్ అనుమానాలు ఉంటే వెంటనే పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు,ప్రజలు,వివిద సంఘాల నాయకులు,యువత, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



కొండమల్లేపల్లి,9జూన్.ప్రభాతవార్త:
కొండమల్లేపల్లిలోని కోల్‌ముంతల్ పహాడ్ గ్రామంలో సోమవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ అధికారులకు వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరించి ప్రజలు,రైతులకు ఎలాంటి భూసమస్యలు రాకుండా చూడాలన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులలో రైతుల ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కోరారు.భూ భారతి రెవెన్యూ సదస్సులలో ప్రజలు,రైతులు భూ సమస్యలు ఉంటే రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని వారు పేర్కొన్నారు.రెవెన్యూ సదస్సులలో తహసీల్దార్ నరేందర్,ఆర్ఐ దయానంద్‌రెడ్డి, మాడ్గుల యాదగిరి,రాణి రాజునాయక్,భాస్కర్‌నాయక్, సెక్రటరీలు, వీఆర్ఏలు,రైతులు ,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సును వినియోగించుకోవాలి

గట్టుప్పల్,9జూన్.ప్రభాతవార్త:
భూ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం తీసుకువచ్చిన భూ భారతి కార్యక్రమంలో భాగంగా గట్టుప్పల్ గ్రామానికి సంబందించి రెవెన్యూ సదస్సు (మంగళవారం) గ్రామంలోని రైతువేదికవద్ద నిర్వహించడడుతుందని ఎమ్మార్వో రాములు తెలిపారు.భూమికి సంబంధించిన ఏవైనా సమస్యలు,అభ్యంతరాలు,మార్పులు,హక్కుల పత్రాలు,వారసత్వపు కేసులు వంటి అంశాలు ఉన్న రైతులు తప్పకుండా హాజరై తమ సమస్యలపై ఫిర్యాదులను తప అందించాలని,ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ భూసమస్యలకు పరిష్కారం పొందాలని ఆయన అన్నారు.

## నిజమైన పేదవాడికి ఇల్లు ఇవ్వలేదు

### నేతల డబ్బుల దందాకు నిరుపేదలు బలికావద్దు
### అయితగోని నర్సింహా ఆవేదన

గట్టుప్పల్,9జూన్. ప్రభాతవార్త:



రెక్కాడితేగానీ డొక్క నిండని పరిస్థితిలో,పూరి గుడిసెలో ఉంటున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఉచిత గృహాల పథకం ఒక ఆశగా మారింది.కానీ కొందరు వ్యక్తులు ఇందిరమ్మ ఇల్లుకు డబ్బుల దందాకు తెరలేపారు.ఈ దందాకు నిరుపేదలు బలవుతున్నారు. గట్టుప్పల్ మండలం,అంతంపేట గ్రామంలో నివసిస్తున్న అయితగోని నర్సింహా ఒక నిజమైన నిరుపేద.కుటుంబ పోషణకోసం కూలీ పనులు చేసుకుంటూ రోజుగడుపుతున్నారు.ఒక పూరి గుడిసెలో అతికష్టంగా జీవితం గడుపుతున్నారు.ఈ పేదవాడికి ఇందిరమ్మ పథకం అందని ద్రాక్షగా మారింది.కాగా అక్కడి కొందరు గ్రామస్థాయినేతలు ఇల్లు కావాలంటే డబ్బులు ఇవ్వాలని అడిగినట్లు నర్సింహ చెబుతున్నారు.డబ్బులు ఇవ్వలేని స్థితిలో ఉండటంతో అర్హత కలిగి ఉన్నప్పటికీ ఆయనకు ఇల్లు కేటాయించలేదని,ఇది నిరుపేదలపట్ల తీవ్ర అన్యాయమని స్థానికులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి వ్యవస్థలు గ్రామాల్లో నడుస్తున్నాయని,పథకాల మాధ్యమంగా అందుబాటులోఉన్న హక్కులను కొందరు తమ స్వప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నారని,ఇది పూర్తిగా ప్రభుత్వ నైతికతకు వ్యతిరేకమని మండిపడుతున్నారు.ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలని,నిజమైన అర్హులకు హక్కు కల్పించేలా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబం,గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.ఎమ్మెల్యే న్యాయం చేస్తారని నమ్మకం ఉందని,తమ అభ్యర్థనతో సమస్యను ప్రభుత్వం ముందుకు తీసుకెళ్లాలని వారు కోరుతున్నారు.




## ఘనంగా పాల్వాయి గోవర్ధన్ రెడ్డి వర్ధంతి



మునుగోడు జూన్ 09 ప్రభాత వార్త
మాజీ కేంద్ర మంత్రి , రాజ్యసభ సభ్యులు దివంగత పాల్వాయి గోవర్ధన్ రెడ్డి ఎనిమిదవ వర్ధంతిని పురస్కరించుకుని బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు, అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు బ్రెడ్, అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.సేవా కార్యక్రమం అనంతరం పాల్వాయి గోవర్ధన్ రెడ్డి చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ ఆయనను కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాల్వాయి వెంకటరెడ్డి, మారగొని అంజయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ మేకల శ్రీనివాస్ రెడ్డి, ఈద శరత్ బాబు, యడవల్లి సురేష్ కుమార్, అయితగోని విజయ్, వనం లింగయ్య, దుబ్బ రాజశేఖర్, దోటి కరుణాకర్, సురిగి లింగస్వామి, రవి, జిట్టగోని మల్లేష్, బోయపర్తి సురేష్, పందుల రాజేష్, పందుల సూరన్న, బోయపర్తి సైదులు, ఈదులకంటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి వర్ధంతి

చండూరు,9జూన్.ప్రభాతవార్త:



మాజీ మంత్రి పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి 8వ వర్ధంతిని సోమవారం చండూరు మున్సిపాలిటీలోగల ఆయన విగ్రహంవద్ద కుమారులు శ్రవణ్‌కుమార్‌రెడ్డి, శంతన్‌రెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో భాగంగా ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను కొనియాడారు.2017లో ప్రజా సేవలో ఆయన తుదిశ్వాస విడిచారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇడికుడ మాజీ సర్పంచ్ నల్ల లింగయ్యయాదవ్,ఇడికుడ గ్రామ నాయకులు,ప్రజలు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బురకల భిక్షం,తేలుకుంట్ల జానయ్య, పన్నాల లింగయ్యయాదవ్,రావిరాల నగేష్,చొప్పరి లింగయ్య,పంతంగి వీరయ్య,భీమనపల్లి శేఖర్,బోయపల్లి స్వామి,పన్నాల శ్యామ్,పాల్వాయి అభిమానులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## నక్షదారి మాయం...ఖబరస్తాన్‌కు దారేది...

చింతపల్లి,9జూన్.ప్రభాతవార్త:



నక్ష బాటను ఆక్రమించుకోవడంతో ఖబరస్థాన్‌కు దారిలేక ఇబ్బందులు పడుతున్నామని సోమవారం గోడకొండ్లలో ఏర్పాటు చేసిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ముస్లింలు చింతపల్లి డిప్యూటీ తహసీల్దార్ అర్షద్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోడుకొండ్ల గ్రామ ముస్లీంలకు ఖభరస్థాన్‌ను దారి హెచ్ఎండబ్ల్యూఎస్ బి రిజర్వాయర్ ముందునుండి నక్షబాట,అదేవిదంగా ధర్మశాల పక్కనుండి మరొక నక్ష ఉండేదని తెలిపారు.ఈ దారిని కొంతమంది రైతులు నక్షబాటను ఆక్రమించుకున్నారని,ముస్లింల కుటుంబంలో ఎవరైనా చనిపోయినచో ఖబరస్థాన్‌కు వెల్లడానికి చాలా ఇబ్బందికగా ఉన్నదని,రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించి ఖబరస్థాన్‌కు నక్షబాటను ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరారు.వినతిపత్రం అందజేసినవారిలో యూసుఫ్,ఖదీర్, మాక్బుల్, రఫీక్, రషీద్,మజీద్,నయీమ్,ఖలీల్‌బేగ్, అక్బర్,బాబర్,జబర్, తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచాలి

మండల విద్యాధికారి ఆకవరపు రాజేంద్ర ప్రసాద్ ....!!



**ప్రభాతవార్త కేతేపల్లి జూన్ 9** చెరుకుపల్లి గ్రామం లో బడి బాట కార్యక్రమం లో పాల్గొన్న కేతేపల్లి మండల విద్యాధికారి ఆకవరపు రాజేంద్ర ప్రసాద్ మాజీ సర్పంచ్ బొస్క ప్రసాద్ ఈ సందర్భంగా గ్రామంలో డోర్ టూ డోర్ సర్వే నిర్వహించి తల్లితండ్రులకు ప్రభుత్వ పాఠశాలలో ఉన్న వసతుల గురించి వివరిస్తూ ప్రైవేట్ పాఠశాల లకు పంపించకుండా ప్రభుత్వ పాఠశాలలో పంపించాలని కోరడం జరిగినది, ప్రభుత్వ పాఠశాల లో ప్రయివేటు పాఠశాల ల కంటే ధీటుగా మంచి అనుభవజ్ఞులు అయిన ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఎల్ఈడి బోధన, కంప్యూటర్ బోధన, మధ్యాహ్న భోజన అమలు, లాంటి ఎన్నో కార్యక్రమాల తో ,ఆట పాటలతో విద్యాబోధన ఉంటుందని, తప్పకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాల లకు పంపించాలి అని తల్లితండ్రులను కోరారు,గ్రామం లో ప్రభుత్వ బడి నీ కాపాడాల్సిన బాధ్యత మన అందరి పై ఉంది, అన్ని వసతులు ఉన్న ప్రభుత్వ పాఠశాల లోనే విద్యార్థులను చేర్పించాలి అని చెరుకుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ బొస్క ప్రసాద్ అన్నారు,ఈ కార్యక్రమం లో గ్రామస్తులు పిట్టల వెంకన్న నాగార్జున ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.రాజబాబు, ఉపాధ్యాయులు రమేష్ , వెంకట మోహన్, శంకర్, కవిరాజు, సరిత, శ్రీనివాస్, రేణుక, జయసాగర్, అంగన్వాడీ సిబ్బంది ప్రేమలత సుమలత, సిఆర్పి కంచర్ల మహేందర్ పాల్గొన్నారు.

## 'కోనం'కు గౌరవ డాక్టరేట్ విద్యారంగం లో విశిష్ట సేవలకు గుర్తుంపు..

చిట్యాల, జూన్ 9, ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖులు కోనం శ్రీనివాస్ గౌరవ డాక్టరేట్ అవార్డును అందుకున్నారు. వీరు ప్రస్తుతం చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ ఫ్రెండ్ షిప్ మినిస్ట్రేస్ సంస్థ హైదరాబాద్ లోని అలైడ్ ఆర్టిస్ట్స్ ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ సముద్రాల వేణుగోపాలాచారి, హాస్యబ్రహ్మ డాక్టర్ శంకర నారాయణ చేతుల మీదుగా కోనం శ్రీనివాస్ కు గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేసారు. విద్యారంగంలో ఆయన చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ సత్కారాన్ని అందజేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఉపాధ్యాయుడిగా గురుతరమైన బాధ్యతలను నిర్వహిస్తున్న కోనం శ్రీనివాస్ సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా స్వచ్ఛందంగా భాగస్వాములు కావడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ కోనం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మకమైన గౌరవ డాక్టరేట్ పురస్కారాన్ని అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. తన కృషిని గుర్తించి అవార్డును అందజేసిన సంస్థ నిర్వాహకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు డాక్టర్ ఆలూరి విల్సన్, డాక్టర్ పివిపి అంజనీకుమారి, డాక్టర్ ఎన్.ఇందిర, డాక్టర్ దేవసేన, డాక్టర్ సి.నారాయణ స్వామి, డాక్టర్ తరుణ్ కుమార్ మహతా పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

చిట్యాల, జూన్ 09, ప్రభాతవార్త



ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఏర్పాటైన ఎమ్మార్పీఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జూలై 7వ తేదీన వాడవాడల ఘనంగా నిర్వహించాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ పేర్కొన్నారు. చిట్యాలలో సోమవారం జరిగిన ఎమ్మార్పీఎస్ మండల సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంద క్రిష్ణ మాదిగ నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గత మూడు దశాబ్దాలుగా చేసిన రాజీలేని పోరాటంతో చివరికి విజయం దక్కిందన్నారు. ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి అన్ని కులాల ప్రజలు, రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని ఆయన పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ సంఘం ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఏర్పాటయిన అన్ని వర్గాల సంక్షేమం కోసం అనేక పోరాటాలను చేసిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం సుదీర్ఘకాలంగా చేసిన పోరాట ఫలితంగానే మంద క్రిష్ణ మాదిగకు భారత ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించిందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో మాదిగ జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గాదె రమేష్, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు మేడి శంకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎరసాని గోపాల్. ఎంఎస్పీ మండల అధ్యక్షుడు నోముల పురుషోత్తం, జిడిమెట్ల రవీందర్. కావలి క్రిష్ణ. జోగు ప్రవీణ్, మేడి లింగస్వామి. మేడి నర్సింహ్మా, జనగాం అర్జున్. రుద్రవరం లింగస్వామి, మేడి ధనుంజయ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని పరామర్శించిన దైద రవీందర్

ప్రభాతవార్త నకిరేకల్ జూన్ 9



నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని కడపర్తి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుబ్బాక యాదగిరి రెడ్డిమోకాలికి గాయం కావడంతో ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న వారిని స్వగృహంనకు వెళ్లి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారిని పరామర్శించినదైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కడపర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు దురుసు సైదులు యాదవ్, కడపర్తి గ్రామ శాఖ కార్యదర్శి వాడపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు భూపతి నరేష్ గౌడ్, కర్నే పరమప్ప, భద్రయ్య, కొండయ్య, రావుల రమేష్, గిలకత్తుల శ్రీనివాస్, గొల్ల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు

## బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న గాజుల సుకన్య

ప్రభాతవార్త నకిరేకల్ జూన్ 9

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని నకిరేకల్ జిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు ఈరోజు నకరేకల్ పట్టణంలో సంతోష్ నగర్ కాలనీలో ఇంటింటి బడిబాట ప్రచార కార్యక్రమం నిర్వహిస్తుండగా ఉపాధ్యాయులతో కలిసి ప్రచారంలో పాల్గొనడం జరిగింది,ఈ కార్యక్రమంలో జిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు శ్రీలత, వాణి, ప్రశాంతి, మనీషా, మోనిక, తదితరులతో కలిసి పాల్గొన్నగాజుల సుకన్య శ్రీనివాస్,తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నకిరేకల్ మున్సిపల్ కౌన్సిలర్ విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






## మున్సిపల్ కార్మికులకు హెల్త్ క్యాంప్

చిట్యాల, జూన్ 9, ప్రభాతవార్త



పట్టణ పరిధిలో 100 రోజు ప్రణాళికలో భాగంగా 8వ రోజు సోమవారం చిట్యాల పురపాలక సంఘ పారిశుధ్ధ్య సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 40 మంది పారిశుధ్య కార్మికులకు వివిధ పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ సత్యానరేష్, సిహెచ్ఓ నర్సింగ్ రావు, ఆరోగ్య కార్యకర్తలు సరళ, పుష్ప, ఆశా కార్యకర్తలు గీత, కవిత లు మునిసిపల్ సీనియర్ అసిస్టెంట్ ధనలక్ష్మి , మెప్మా సరిత, ఇన్ చార్జి సానిటరి ఇన్ స్పెక్టర్ శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరుమడ్లకు బస్సు సౌకర్యం కల్పించాలి

మండలి చైర్మన్ గుత్తా, మంత్రి పొన్నంకు వినతి



**చిట్యాల రూరల్, జూన్ 09, ప్రభాతవార్త :** చిట్యాల నుండి వయా ఉరుమడ్ల మీదుగా మునుగోడు వరకు, దేవరకొండ నుండి వయా ఉరుమడ్ల మీదుగా యాదగిరిగుట్ట వరకు, హైదరాబాద్ నుండి ఉరుమడ్లకు నైట్ హాల్ట్ బస్సు సౌకర్యాన్ని కల్పించాలని చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు సోమవారం వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో చిట్యాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పోలగోని స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్ నాయకులు పాకాల దినేష్, రూపని యాదయ్య, మర్రి రమేష్, మర్రి శ్రీకాంత్, ఉయ్యాల నరేష్, ఎలిమినేటి హరిప్రసాద్, జనపాల జానయ్య, బోయ సాయి తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి నిత్యావసర సరుకుల అందజేత



**నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 9** ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని చిన్న తుమ్మల గూడెం గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ నాయకులు తాజా మాజీ వార్డ్ సభ్యులు బండారు రాములు తండ్రిగారైన బండారు మారయ్యకు స్థానిక నాయకులు నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులనున పరామర్శించారు.సోమవారం మారయ్య చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం,ఇతర నిత్యావసర సరుకులను మాజీ ఎంపిటిసి దాసరి కృష్ణయ్య, భోగ వెంకన్న , బత్తిని రమేష్ గౌడ్ తదితరులు అందజేశారు.

# "అమ్మ మాట అంగన్వాడి బాట" కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలి

**ఈ సందర్భంగా 3 సంవత్సరాలలోపు పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమంలో గ్రామ పంచాయతీలు ,గ్రామ ప్రజలను భాగస్వాములను చేయా లి**



**నల్గొండ. ప్రతినిధి .ప్రభాతవార్త జూన్ 9** ఈనెల 10 న "అమ్మ మాట అంగన్వాడి బాట" ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని ఆమె జిల్లా సంక్షేమ అధికారిని, అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులతో పాటు, గ్రామ పెద్దలు అందర్నీ భాగస్వాములను చేయాలని చెప్పారు. అంగన్వాడీ ఆవరణలను శుభ్రంగా ఉంచుకోవడం,అనవసరమైన సామాగ్రిని తొలగించడం, చెత్తా,చెదారం తీసేసి పిల్లలు సంతోషంగా అంగన్వాడీలో చేరేలా తల్లుల కమిటీలు, స్వయం సహాయక సంఘాలతో గ్రామంలో తిరగాలని,అంగన్వాడీ ద్వారా అందించే సేవల గురించి తెలియజేయాలన్నారు. రోజువారీ కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ 10 న అంగన్వాడీలను అలంకరించాలని ,తల్లి దండ్రులు పిల్లలతో సెల్ఫీ దిగడం, అంగన్వాడీ స్థాయిలో తల్లుల కమిటీలు, గ్రామైక్య సంఘాలు, మహిళా స్వయం సహాయక సంఘాలు, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి పండగ వాతా వరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని, 11 వ తేదీన ఇల్లిల్లు తిరిగి పూర్వ పాఠశాల విద్య పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు పాఠశాల పూర్వ విద్య గురించి, అంగన్వాడీ కార్యక్రమాల గురించి, కాలపట్టిక ,అన్ని విషయాలను తెలియ చేయాలని, పిల్లల్ని అంగన్వాడీలో చేర్చుకోవాలని ,పాఠశాల పూర్వ విద్య పూర్తిచేసిన పిల్లలకు సర్టిఫికెట్లు ప్రదానం చేయాలని, ఐదు సంవత్సరాల పైబడిన పిల్లల్ని ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. ఈ నెల 12 నుండి 16 వరకు అన్నీ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషన్ కిచెన్ గార్డెన్ ల అభివృద్ధి, పౌష్టికాహార ప్రాముఖ్యత తెలియ జేయాలని, అభ్యసన కేంద్రాలకు గుర్తింపు, అందుకు తగ్గ మెటీరియల్లు సంసిద్ధం చేసుకోవడం, పిల్లల సంరక్షణ వంటివి చేపట్టాలన్నారు. ఈ నెల 17న సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వ హించాలని, పాఠశాల పూర్వ విద్య ప్రాముఖ్యతను మరోసారి అందరికీ తెలియ జేయాలని, ఇందుకు సంబంధించి అంగన్వాడీల ద్వారా అందించే పుస్తకాలు, అసెస్మెంట్ కార్డులు ప్రదర్శించాలని, తల్లిదండ్రులతో పాటు, తాతలు, అమ్మమ్మలు, నానమ్మలు అందర్నీ పిలవాలని, గ్రామ పెద్దలను గ్రామంలోని ప్రజలను ఇందులో భాగస్వాములు చేయాలని, ఆరోగ్యంగా ఉన్న పిల్లల తల్లిదండ్రులకు అవార్డు ఇవ్వాలని, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టాలని ఆమె ఆదేశించారు.

## నల్లగొండ వార్త

# బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పని చేయాలి

**పోలీసు గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. జూన్ 9** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు.

# నల్గొండ జిల్లాలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్గొండ టౌన్ జూన్ 09,ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్లగొండ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం మరియు ఆర్డీవో కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి అక్కడ పరిపాలన పరిస్థితులు అధికారుల పనితీరు ప్రజలకు అందుతున్న సేవల తీరును సమీక్షించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి పలు ఫైళ్లను పరిశీలించి అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ఏ విఫలత కూడా సహించబోమని హెచ్చరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా విని తగిన సూచనలు అధికారులకు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లా అభివృద్ధిలో ప్రతి అధికారి తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని మంత్రి కోరారు. ఈ ఆకస్మిక తనిఖీలు జిల్లా పరిపాలనలో జవాబు దారితనాన్ని పెంపొందించడానికి ప్రజల నమ్మకాన్ని పెంచడానికి దోహదం పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రేషన్ కార్డు దారులు సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దు

**పౌర సంబంధాల అధికారి**

**నల్గొండ టౌన్ జూన్ 09,ప్రభాత వార్త:** నల్గొండ జిల్లాలోని సమస్త రేషన్ కార్డుదారులకు ప్రభుత్వ ఆదేశాల మేరకు రానున్న వర్షాకాలం దృష్ట్యా మూడు నెలలకి జూన్, జూలై మరియు ఆగస్టు నెలకి గాను ఒకేసారి సన్న బియ్యం పంపిణీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. కావున రేషన్ కార్డుదారులు మూడు నెలలకు గాను ఒకేసారి ఈ జూన్ మాసంలోనే సన్న బియ్యం తీసుకోగలరని తెలియజేయునది. అదేవిధంగా ఇట్టి బియ్యం పంపిణీ ప్రక్రియ జూన్ 30, 2025 వరకు కొనసాగుతుంది. కాబట్టి రేషన్ కార్డుదారులు సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎలాంటి ఆందోళన చెందవద్దని ప్రతి కార్డుదారునికి సన్న బియ్యం ఈనెల 30 జూన్ 2025 వరకు పంపిణీ చేయడం జరుగుతుందని నల్గొండ పౌర సంబంధాల అధికారి సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్స్ ఆర్డర్స్ ఇవ్వాలి

**అక్రమ అరెస్టులను ఖండించండి: సిపిఎం**



**నల్గొండ టౌన్ జూన్ 09,ప్రభాత వార్త:** మా నుండి ఎలాంటి ఆందోళన కార్యక్రమాలు లేకున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలంటూ అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడాన్ని సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ లు ఖండించారు. సోమవారం పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో వారు మాట్లాడుతూ.. లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, మౌలిక సదుపాయాలు కల్పించాలని అనేక రూపాల్లో ఆందోళన చేయడం జరిగిందని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాలు నిర్మాణ దశలో ఉన్నందున ఇంకా ఎలాంటి పోరాట కార్యక్రమం రూపొందించలేదని అన్నారు. ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో ఎలాంటి ఆందోళన కార్యక్రమం లేకున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలంటూ పోలీసులు అరెస్టు చేసి స్టేషన్ కు తీసుకురావడం సరి కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కొంతమంది నాయకులు అరెస్టు చేయడం ద్వారా పోరాటాలు ఆపుతామనుకోవడం అవివేకం అన్నారు. తక్షణమే లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు ప్రొసిడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, మౌలిక సదుపాయాలు పూర్తి కాగానే స్వాధీనపర్చాలని వారు డిమాండ్ చేశారు.

# సర్కారీ బడుల్లోనే సకల సౌకర్యాలు



**నల్గొండ రూరల్ జూన్ 09, ప్రభాతవార్త:** నల్గొండ మండలం ఖాజీ జీ రామారం గ్రామ పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానో పాధ్యాయులు యుగంధరా చారి ఆధ్వర్యంలో గ్రామంలో నాలుగవ రోజు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గ్రామస్తులు కలిసి గడపగడపకు తిరుగుతూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ సందర్భంగా సర్కారీ బడుల్లో విద్యార్థులకు అందిస్తున్న సకల సౌకర్యాలు బోధనాపత్తుల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు షేక్ మున్వర్ ఉన్నిసా బేగం, షేక్ షబ్బీర్ బాబా, మాజీ కోఆప్షన్ షేక్ మొహమ్మద్, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొద్దుపల్లి రాజేష్, చింతపల్లి నాగయ్య విద్యార్థులు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యాపథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్**

**కట్టంగూర్, జూన్ 9, ప్రభాతవార్త** ప్రభుత్వం అందిస్తున్న విద్యా పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కట్టంగూర్ మండల మాజీ జడ్పిటిసి తరాల బలరామ్ కోరారు. రాష్ట్ర విద్యాశాఖ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల పరిధిలోని ముత్యాలమ్మ గూడెం గ్రామంలో బడిబాట ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ విద్యా విధానంలో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా సౌకర్యాలు ఉన్నాయని, ప్రస్తుతం అన్ని పాఠశాలలో పూర్తిస్థాయి ఇంగ్లీష్ మీడియం విద్య అందుబాటులోకి వచ్చిందని, ప్రభుత్వ పాఠశాలలో సువిశాలమైన క్రీడా మైదానాలు ఉన్నాయని అలాగే అనుభవజ్ఞులైన బోధన సిబ్బంది ఉన్నారని తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలు చదివించాలని ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లి వేలాది రూపాయలు వృధా చేసుకోవద్దని ఆయన హితవు పలికారు. కట్టంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమమైన ఫలితాలు సాధించినందుకు ఆయన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్య క్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కొంక ఆంధోని, ఉపాధ్యాయులు అబ్దుల్ గఫూర్, చిన్న చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలి: ప్రభుత్వ విప్

*మోటకొండూర్ జూన్ 9 ప్రభాత వార్త*

మోటకొండూర్ గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో,అష్ట ఐశ్వర్యాలతో ,పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు ముందుగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం మండల కేంద్రంలో రెండు సంవత్సరాల క్రితం వైభవంగా పున ప్రతిష్టించిన శ్రీ మహాలక్ష్మి ్మ, భూలక్ష్మి ్మ, బొడ్రాయి మూడవ సంవత్సరం పండుగలో భాగంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు యేల్లంల సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్ వడ్డబోయిన శ్రీలత, వేద



పండితులు మణికంఠ శర్మ చే పంచామృతాలతో అభిషేకాలను నిర్వహించి పట్టు వస్త్రాలను అలంకరించారు అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు మూడవ సంవత్సరం బొడ్రాయి పండుగ ఘనంగా నిర్వహించిన మాజీ సర్పంచ్ శ్రీలత శ్రీనివాస్ లకు ఎమ్మెల్యే బీర్లా ఐలయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు వంగపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గంగాప ్రరం మల్లేష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయ కులు బిర్లా శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కొంత మోహన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘు నాథరాజు , మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్, పట్టణ శాఖ బుగ్గ కొమురయ్య , మాజీ ఉపసర్పంచ్ రేగు శ్రీనివాస్ ,భూమండ్ల శ్రీనివాస్ ,జూకంటి మధు, కంకల ఎలేందర్, వంగపల్లి మహేందర్, వంగాల మల్లేష్ ,ప్రతికంఠం గౌతమ్ రాజు, బోయిని ఝాన్సీ, కాంగ్రెస్ పార్టీ

## సీఎం పర్యటన ఆలేరుకు ఒరగబెట్టిందేమీ లేదు : బిఆర్ఎస్

*రాజాపేట, జూన్ 9 ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలేరు నియోజకవర్గ పర్యటన వల్ల ప్రయోజనం ఏమీ లేదని, కేవలం పదవి గండం భయంతో ఎమ్మెల్యేలు మంత్రులకు సీఎం భజన చేసినట్లుగా ఉప న్యాసం ఉందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సట్టు తిరుమలేష్ ఆరోపించారు. సోమవారం ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నీ విమర్శించే నైతిక హక్కు కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు కాంగ్రెస్ వాళ్ల బీఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత ఆరోపణలు మానుకోవాలని లేనిచో ప్రజలే తిరగబడే రోజులు వస్తాయని హెచ్చరించారు. పది సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధిని కాంగ్రెస్ వాళ్ల చూడకపోవడం, ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్న ఇచ్చిన 420 హామీలు అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు.ఉచిత బస్సును వినియోగించుకుంటున్న మహిళలను అవహేళన చేస్తూ, మిగతా హామీలన్నీ తుంగలో తొక్కారన్నారు. పింఛన్ పెంపు, తులం బంగారంతో పాటు రైతు



భరోసాను ఎగనామం పెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. గంధ మల్ల ప్రాజెక్టు కాళేశ్వరం ప్రాజెక్టు అంతర్భాగమేనని, అలాంటి ప్రాజెక్టు బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలోనే మంజూర అయిందని, యాదగిరిగుట్టలో మెడికల్ కళాశాల సైతం ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేం దర్రెడ్డి ప్రత్యేక కృషితో మాజీ ముఖ్యమంత్రి సీఎం కెసిఆర్ మంజూరు చేశారని గుర్తు చేశారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులకు అప్పట్లోనే అట్టహాసంగా శంకుస్థాపన చేసిన పనులకు మళ్లీ కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు శంకుస్థాపనలు చేయడం సిగ్గుచేటు అన్నారు. యాదగిరిగుట్ట పైన గోపురం స్వర్ణ తాపడం కోసం గత ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేశారే కానీ, ప్రస్తుత సీఎంకు ఎలాంటి సంబంధం లేదన్నారు. . బీర్ల ఐలయ్య అభివృద్ధి దృష్టి సారించాలని అనవసరంగా దూషించడం మానుకోవాలన్నారు. ఆలేరు ప్రజ లు ఎమ్మెల్యే తీరును గమనిస్తున్నారని, ప్రజలకు ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని అన్ని రంగాలు అభివృద్ధి చేసి చూపించి సత్తా చాటుకోవాలన్నారు. మండలంలోని గొలుసు కట్టు చెరువులు 15వ ప్యాకేజీ ద్వారా నింపే కార్యక్రమాన్ని గతంలో సునీత మహేందర్ రెడ్డి ప్రారంభించగా మిగిలిన పనులు మూడు నెలల్లో పూర్తి చేస్తానని చెప్పిన ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అవసరమైతే సొంత నిధులు వెచ్చిస్తానని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ సమావేశంలో నాయకులు బెడిద వీరేశం, కాకల్ల ఉపేందర్, గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, చింతలపూరి వెంకటరామిరెడ్డి, సంధిల భాస్కర్ గౌడ్, ఎర్ర గోకుల జస్వంత్, మేక వెంకటేశ్వర్ రెడ్డి, మర్ల నాగరాజు, బిళ్ళకుదురు రాజు, గొడుగు రాజు, గజ్జల రాజు, బోగ హరినాథ్, లక్ష్మణ్ నాయక్, ఉప్పలయ్య గౌడ్, ఉల్లి రమేష్, సోమలింగం గుప్తా, ఎమ్మ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీటితో నిండిపోయిన మురుగు కాలువ- చినుకు పడితే చిత్తడే

### చెత్తా చెదారంతో నిండి నీరు

### ప్రవహించలేని స్థితిలో ఉన్న మురుగు కాలువ

*నేరేడుచర్ల జూన్ 9 ప్రభాతవార్త*

చిన్న వర్షం కురిసిన రహదారిపై పాదచారులు వాహనాచోదకులు వెళ్లలేని పరిస్థితిలో నేరేడుచర్ల లోని సిపిఎం పార్టీ కార్యాలయ రహదారి అద్వాన స్థితికి చేరింది, ఈ వీధిలోగతంలో దశాబ్ద కాలం క్రితం నిర్మించిన సీసీ రోడ్డు మురుగు కాల్వ కన్నా తక్కువగా ఉండడంతో రహదారిపై నుండి ప్రవహించే నీరు డ్రైనేజీలోకి వెళ్లలేక రహదారి మొత్తం నీటిమయంతో నిండిపోతుంది, అంతేకాకుండా ఈ రహదారి వెంట ఉన్న సాగర్ కాలువ పంట పొలాలు లేకపోవడంతో మురుగు కాలువగా ఉపయోగిస్తున్నటతో చెత్తాచెదారంతో నిండి వర్షానికి వచ్చే వరద నీరు ఈ డ్రైనేజీ





నుండి ప్రవహించలేని పరిస్థితి నెలకొంది దీంతో వర్షం నీరు రహదారి నుండి డ్రైనేజీలోకి వెళ్లలేక డ్రైనేజీలో నీరే రహదారిపై ప్రవహిస్తుంది, చిన్న వర్షం వచ్చినా రోజులకొద్దీ రహదారిపై నీరు నిల్వ ఉండటంతో పాదచారులు వాహన ఛోధకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు, ప్రధాన కూడలి నుండి పలు వీధుల్లోకి వెళ్ళడానికి ఈ రహదారి ప్రధానమైనది, ఈ రహదారి ప్రతినిత్యం రద్దీగా ఉంటుంది రహదారిపై మురుగునీరు వర్షపు నీరు నిల్వ ఉంటుందని ప్రయాణించలేని పరిస్థితిలో ఉన్నందున మున్సిపల్ అధికారులు చొరవ తీసుకొని ఈ రహదారిపై నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకొని ఇబ్బందులు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు

## ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ

*రాజాపేట జూన్ 9 ప్రభాతవార్త*

మండలంలో ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు, కళ్యాణ లక్ష్మీ ్మ ,షాధి ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సోమవారం జరిగింది. మీనాక్షి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో లబ్ధిదారులకు బీర్ల ఐలయ్య అందజేశారు. మండలంలో 193 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ ్మ చెక్కులను,, 275 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను బీర్ల అయిలయ్య పంపిణీ చేసినట్లు తహసిల్దార్ ఇంద్రకర్ అనిత ఎంపీడీవో నాగవేణి లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈశాన్యాలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, ఆలేరు నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్ రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, నమిల కేదారి గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, మాడోత్ విఠల్ నాయక్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రంజీ నాయక్, జూకంటి ప్రవీణ్, పాండవుల



బసవరాజు గౌడ్, రేణిగుంట గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్దుల నరేష్, మేడిశెట్టి సురేష్, రాజపేట అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, పెద్దోళ్ల ప్రభాకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,

## టెండర్లు అయిన వాటికి మళ్లీ శంకుస్థాపన చేయడం సిగ్గుచేటు



*..ఆలేరు జూన్ 9 ప్రభాతవార్త*

వామ్మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో యాదాద్రి అభివృద్ధి మెడికల్ కాలేజ్ శంకుస్థాపన చేసి జీవో విడుదల చేసిన టెండర్లు అయిన వాటిని మళ్లీ శంకుస్థాపన చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 6వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1500 కోట్లతో నియోజకవర్గ అభివృద్ధికి కృషి అని శంకుస్థాపన చేసిన మెడికల్ కాలేజీ ను తిరిగి శంకుస్థాపన చేయడం ఏమిటని అన్నారు గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత కొలనుపాకలో బ్రిడ్జి శంకుస్థాపన చేసి టెండర్ చేసిన వాటిని మళ్లీ శంకుస్థాపన చేయడం, అదేవిధంగా 9 కుల సంఘాలకు సొంత భవనాలు సాంక్షన్ జిల్లా కలెక్టర్ పండు నుంచి తీసుకున్న వాటిని రద్దు చేసి పక్క గ్రామాల్లో సిసి రోడ్డు పనులు వేసినటువంటి కాంగ్రెస్ నాయకులు మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జంగ స్వామి, మామిడాల అంజయ్య, ఆరె మల్లేశం, విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు మామిడాల భానుచందర్ బైరి కాలేందర్ గౌడ్ ఎదునూరి భాస్కర్ ,దూసరి గణేష్ తదితరులు పాల్గొన్నారు

## బిసి సంక్షేమ సంఘం 1వ వార్డు అధ్యక్షునిగా ఎస్కె.హనీఫ్



*హుజూర్‌నగర్‌టౌన్ జూన్ 9 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని మొదటి వార్డు జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షునిగా వార్డుకు చెందిన ఎస్కె.హనీఫ్‌ను నియమిస్తూ జాతీయ బిసి సంక్షేమసంఘం హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాసరావు సోమవారం పట్టణంలోని బిసి భవనంలో ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ధూళిపా ళ శ్రీనివాస్ మాట్లాడుతూ బిసిలు రాజకీయంగా ఐక్యమై తమ హకు ్కలను సాధించుకోవాలని కోరారు. కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలనుంచి రాజ్యాంగబద్దంగా బిసిలకు రావలసిన నిధులను, పథకాలను పొందేందుకు చైతన్యవంతంతో ముందుకు సాగాలన్నారు. రాజకీయంగా బిసిలను చైతన్యపరచడానికి సంఘంగా ఉత్సాహవంతు లను బాధ్యులుగా నియమించి హక్కుల సాధనకై ముందుకు వెళుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంఘం పట్టణ అధ్యక్షుడు బొడ్డు గోవిందరావు,మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప,నాయకులు చేపూరి నర్సింహాచారి,కడియాల అశోక్,బండి నాగేశ్వరరావు,కొత్తూరి బ్రహ్మాచారి,శెట్టి శ్రీనివాస్,రావినూతల ఇందిరమ్మ,వట్టి కూటి శ్రీనివాస్,గంజి శివ,ఉప్పతల లక్ష్మణ్,కరె ్న కృష్ణ,కీతా సుధాకర్,కొట్టు శేఖర్,ఒరుగంటి మధు,జక్కుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న భూభారతి రెవెన్యూ సదస్సులు

*తుర్కపల్లి, జూన్ 9 ప్రభాత వార్త*

త్తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో సోమవారం భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూభారతి రైతు చట్టంలో భాగంగా ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని

## మన ఊరి బడిని కాపాడుకుందాం

మిర్యాలగూడ. జూన్ 9 ప్రభాతవార్త:

మన పిల్లలను మన ఊరి బడిలోనే చదివించుకుంటూ మనందరం కలిసి మన ఊరి బడిని కాపాడుకుందాం అని ఈదుల గూడా ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధర్మ నాయక్ అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమం సోమవారం ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చదివించాలంటూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణకాంత్ తో కలిసి మాట్లాడుతూ సుశిక్షి తులై, అపార అనుభవం గల ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయుల తో కార్పొరేట్ స్థాయిలో ఐఎఫ్ బి ద్వారా డిజిటల్ విద్యను విద్యాబోధన అందిస్తూ విద్యార్థులకు అందుబాటులో గ్రంథాలయం ఏర్పాటు చేసి ఉచిత నోట్, పాఠ్య పుస్తకాలు మధ్యాహ్న భోజన పథకం తదితర




ప్రభుత్వ పథకాలు అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలను పటిష్ట పరిచి పరిరక్షి చే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముంతాజ్ బేగం, తావు ర్య , అనిత, జ్యోతి, ధనలక్ష్మీ ్మ, అశ్విని, కాంతయ్య, స్వామి, స్పందన, భవాని తదితరులున్నారు.

## విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

మిర్యాలగూడ.ప్రభాతవార్త:



ప్రభుత్వ విద్యాసంస్థల్లో అన్ని రకాల వసతులను కల్పించి విద్య ప్రమాణాలను మెరుగుపరిచి, ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడంతో పాటు ప్రభుత్వ విద్యను పటిష్టపరిచి విద్యా హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని ప్రోగ్రెసివ్ స్టూడెంట్ యూనియన్ ( పి ఎస్ యు ) రాష్ట్ర అధ్యక్షులు ఆవుల నాగరాజు అన్నారు. సోమవారం స్థానిక జ్యోతిబాపూలే భవన్ లో నిర్వహించిన యూనియన్ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు చేర్పాలంటు ప్రభుత్వం నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల సంఖ్య పెంచే లక్ష ్యంతో విద్యాశాఖ నిర్దిష్ట కార్యాచరణ అమలు చేస్తుందని, అంతకంటే ముందు ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతుల కల్పన లేక పోవడంతో పేద విద్యార్థులు ప్రభుత్వ విద్యకు దూరమవుతున్నారు. ప్రభుత్వ విద్య పటిష్టతలో భాగంగా విద్యారంగ సమస్యలను పరిష్కరించి మూతపడిన పాఠశాలలను వెంటనే జరిపించే ప్రభుత్వ ఉద్యోగం బలంపీఠం చేస్తామన్న ప్రభుత్వ హామీ అమలుకు నోచుకోలేదన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యా సంస్థలపై నియంత్రణ లేకపోవడంతో వారి ఇష్టారాజ్యంగా ఆకర్షణీయమైన పేర్లతో అనుమతులు లేని బ్రాంచలను ఏర్పాటు చేసుకొని ఫీజులను భారీగా దండుకుంటున్నరన్నారు. విద్యార్థులు లేరనే సాకు తో ప్రభుత్వ పాఠశాలలు, గురుకుల పాఠశాలను, కళాశాలలు, వసతిగృహాల మూసివేత నిర్ణయాన్ని వెంటనే విరమించుకొని బోధన బోధనే నేతర సిబ్బందిని నియమించి ప్రభుత్వ పాఠశాలలో పటి ష్టపరచాలన్నారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కన్వీనర్ మచ్చా వంశీ, కో కన్వీనర్ నల్ల గంతుల అజయ్, రవిశంకర్, మహేందర్ రెడ్డి, మనోజ్, అజయ్, అరుణ్ తదితరులున్నారు.

## రైతుపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ఇందిర సౌర గిరి జల వికాస పథకం

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త జూన్ 9



విద్యుత్తు వినియోగం లేకుండా, రైతుపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండా ఇందిర సౌర గిరి జల వికాస పథకం ఉపయోగపడుతుందని కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఇందిరా సౌర గిరిజన వికాస పథకంపై ఆమె సమీక్షి ంచారు. గతంలో ఈ పథకాన్ని ఇందిర జల ప్రభ, తదితర పేర్లతో అటవీ ప్రాంతంలోని గిరిజన రైతులకు అమలు చేయడం జరిగిందని, అయితే విద్యుత్తు ద్వారా బోర్లతో సాగునీటిని అందించే పద్ధతి ఉండేదని, ఇందిర సౌర గిరి జల వికాస పథకం కింద రైతులకు ఇలాంటి ఇబ్బందులను తొలగించడం, ముఖ్యంగా ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ ఇందిర సౌర గిరిజల వికాస పథకం దోహదపడుతుందని తెలిపారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలైన దేవరకొండ, మిర్యాలగూడ తదితర గిరిజన ప్రాంతాలలోని 14 మండలాలలోఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. గుర్తించిన ఈ 14 మండలాల్లో సుమారు 6800 మంది గిరిజనులను ఇందిర సౌర గిరి జల వికాస పథకానికి గుర్తించడం జరిగిందని , ఆర్ ఓ ఎఫ్ ఆర్ కింద గిరిజనులకు పంపిణీ చేసిన భూముల్లో ఈ పథకం కింద సాగు చేసుకునే అవకాశం ఉన్నట్లు ఆమె వెల్లడించారు. గిరిజన భూములు వర్షాధారమైనప్పటికి,ఇందిర సౌర గిరి జల వికాస పథకం కింద బోర్ మోటార్ ని ఏర్పాటు చేసి సోలార్ ద్వారా విద్యుత్ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద ఒక యూనిట్ కు 6 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందని, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా పొందిన, రెండున్నర ఎకరాల పొలం ఉన్న గిరిజన రైతులకు సోలార్ యూనిట్ ను ఇవ్వడం జరుగుతుందని, మొదటి సంవత్సరం జిల్లాలో 270 మంది గిరిజనులకు ఈ పథకం అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు .జిల్లా స్థాయి కమిటీలో పూర్తిగా చర్చించిన మీదట కార్యచరణ ప్రణాళికను రూపొందించి మండల స్థాయిలో ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు సంబంధిత మండల ప్రత్యేక అధికారులు సైతం భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్డివ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధికారులను రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు . ఈసీఐఎల్ ద్వారా దివ్యాంగులకు పంపిణీ చేయనున్న మోటార్ బ్యాటరీ సైకిళ్ళ,తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వై.అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఛత్రు నాయక్, జిల్లా అధికారులు ఉన్నారు. కాగా ఈ సోమవారం (68) ఫిర్యాదులు వచ్చాయి.

## వేముల వీరేశంను ఆదర్శంగా తీసుకుని విద్యార్థికి చేయూత

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 9

విద్యార్థుల చదువు కోసం ఉద్దపన కార్యక్రమంతో అహర్నిశలు కృషి చేస్తున్న నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశంను ఆదర్శంగా తీసుకుని పేద విద్యార్థికి చేయూతను అందించారు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు.వివరాలలోకి వెళ్ళగా మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన ముక్కముల సైదులు కుమారుడిని ఇంటర్ చదివించే ఆర్థిక స్థోమతలేక గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు (ప్రముఖ వ్యాపారవేత్త) నీరుడు అశోక్ రెడ్డిని సంప్రదించగా ఆయన నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఉద్దీపన ఫౌండేషన్‌ను ఆదర్శంగా తీసుకొని తన సొంత డబ్బులతో ముక్కముల గణేష్‌కు రెండు సంవత్సరాలు ఫ్రీ ఎడ్యుకేషన్ ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. పేద విద్యార్థికి చేయూతనందించడానికి ముందుకు వచ్చిన అశోక్ రెడ్డికి గ్రామం తరపున స్థానిక నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

మిర్యాలగూడ వార్త

## తిప్పర్తి ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

ప్రభాతవార్త తిప్పర్తి జూన్ 9



ఎంపీడీవో కార్యాలయం లో మౌలిక వసతులు, కలర్స్ వేయడానికి ఆదేస్తిస్తూ నిధులు మంజూరు చేశారు. అదేవిధంగా ఎమ్మార్వో కార్యాలయం లో సౌకర్యాల మెరుగు కొరకు నిధులు మంజూరు చేశారు. తిప్పర్తి లోని సోమరాజు చెరువు, తిప్పలమ్మ కుంట, బాపని కుంట లను సర్వే చేసి, ఆక్రమణలను గుర్తించాలని ఎమ్మార్వో గారిని ఆదేశించినారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలము మరియు గంగ దేవర గుడికి సంబంధించిన భూమిని సర్వే చేయించాలని ఎమ్మార్వో గారిని ఆదేశించారు. గ్రామాలలో మురికి కాల్వల నిర్మాణాలు, మండలంలోని ఫార్మేషన్ రోడ్ల పై, పంచాయతీరాజ్ ఈ ఈ గారిని వివరాలు అడిగారు. తనను 5 పర్యాయాలు శాసనసభ్యునిగా గెలిపించి మంత్రిగా వ్యవహరించడానికి పాటు పడిన నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి చేస్తానని అన్నారు.అభివృద్ధిలో ముఖ్యమంత్రి నియోజకవర్గం కొడంగల్ తో పోటీపడే విధంగా నల్లగొండ నియోజకవర్గం ను అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తిప్పర్తి ఎమ్మార్వో, పంచాయతీరాజ్ ఈ ఈ, ఎంపీడీవో ఆఫీస్ సూపరెంట్, నల్లగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డీసీసీబీ జిల్లా డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి, తిప్పర్తి మాజీ సర్పంచులు జూకటి మోష, గుండా సత్యనారాయణ, తిప్పర్తి మాజీ ఎంపీటీసీలు పల్లె ఎల్లయ్య, రొట్టెల రమేష్, లోడంగి వెంకన్న, కిన్నెర అంజి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పాదూరు శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ లు అంబేద్కర్, కోన వెంకన్న, బత్తిని మట్టయ్య, వనపర్తి శ్రీరాములు, ముత్తినేని శ్యామ్, దొంతినేని నాగేశ్వరరావు,కుక్కల రమేష్ రెడ్డి, బద్దం సైదులు, ఎస్ కే అలీ .నామ బత్తుల సోమరాజ్ . మమ్మద్ గౌస్ పాష మాతంగి శోభన్ బాబు .తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్ మృతి పట్ల సంతాపం

నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 9



మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన నిమ్మల గోపాల్ అనారోగ్యంతో అకాల మృతి చెందారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉశయ్య సోమవారం ఆయన భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.సంతాపం తెలిపిన వారిలో మాజీ ఎంపిటిసి బొడిగె నరసింహ,సోమనబోయిన యాదయ్య, బొడిగె స్వామి, కల్లూరి లక్ష్మయ్య, బింగి శ్రీనివాస్,జేరిపోతుల సత్తయ్య, బొడిగె యాదయ్య, శిరబోయిన వెంకన్న, మాదగోని శ్రీను తదితరులు ఉన్నారు.

# 40 కోట్లతో మేజర్, మైనర్ కాలువల ఆధునీకీకరణ పనులు

## మైనర్ కాలువలకు మహర్దశ

*నేరేడుచర్ల జూన్ 9 ప్రభాతవార్త*

నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని జాన్ పాడ్ మేనేజర్, మైనర్ కాలువలకు 40 కోట్ల రూపాయలతో చేపడుతున్న ఆధునీకీకరణ పనులతో మహర్దశ చేకూరనుంది, జాన్ పహాడ్ మేజర్ సాగర్ ఎడమ కాలువ కింద 91 కిలోమీటర్ నుండి సుమారు 25 కిలోమీటర్లు ప్రవహించి నేరడుచర్ల. గరిడేపల్లి. పాలకీడు. మండలాల రైతులకు సాగునీరు అందిస్తుంది, కాల్వ నిర్మించినప్పటినుండి ఇప్పటివరకు మేజర్ ,మైనర్ కాలువలకు పూర్తిస్థాయిలో ఇప్పటివరకు మరమ్మత్తులు చేపట్టలేదు, జాన్ పహాడ్ మేజర్ 33 వేల ఆయకట్టు స్థిరీకరించినప్పటికి కాలువ పరిసర ప్రాంతాలు మలేరియా జోన్ తదితరాలు ఆక్రమించి వ్యవసాయ సాగు చేయడంతో సుమారు 40 వేల ఎకరాలకు చేరుకుంది, జాన్ పహాడ్ మేజర్ రెగ్యులేటర్ కింద 74 తూములు ఉన్నాయి, మేజర్ మైనర్ కాలువలు ఇసుకమేటతో , చెత్తాచెదారంతో నిండి ఉండడం, డ్రాపులుతూములు దెబ్బతిని ఉండడం, కాల్వ కట్టలపై పిచ్చి మొక్కలు నిండి ఉండడంతో కాల్వ





స్థిరీకరించిన ఆయకట్టుకే సక్రమంగా నిరందడం లేదు దీనికి తోడు ఆయకట్టు ప్రాంతం మరింత పెరగడంతో కాలువ సామర్థ్యం మేరకు నీరు విడుదల చేసినప్పటికీ కాల్వ కట్టలు బలహీనంగా ఉండడం లైనింగ్ లేకపోవడంతో కాల్వ ఏగువప్రాంతాలకు సక్రమంగా సాగునీరు అందడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, రైతుల కు సక్రమంగా నిరంధించడం కోసం 40 కోట్ల రూపాయలు మంజూరు చేయగా జాన్ పహాడ్ మేజర్ 15.6 కిలోమీటర్ల నుండి 20.6 కిలోమీటర్ల వరకు, ఎల్ 9 ఎల్14, ఆర్ 3, ఆర్ 7, ఆర్ 9, ఆర్ 11, ఆర్ 12, ఆర్ 15 కాల్వల ఆధునీకరణ పనులను చేపట్టారు, ప్రస్తుతం చేపట్టిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయి ఈ పనులు త్వరితగతిన పూర్తయితే కాలువల నుండి సక్రమంగా నీరు ప్రవహించి చివరి భూముల రైతులకు కూడా నీరందే అవకాశం ఏర్పడుతుందని రైతులు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు, సాగర్ నీరు వచ్చేంతవరకు పనులు చేపడతాం... డి అమరేందర్ రెడ్డి జాన్ పహాడ్ మేజర్, మైనర్ కాలువలకు చేపడుతున్న ఆధునీకీకరణ పనులు సాగర్ ప్రాజెక్టు నుండి ఆయకట్టుకు నీరు విడుదల అయ్యేంతవరకు ఎంత మేరకు పనులు పూర్తి అవుతాయో అంతవరకు వేగవంతంగా నిర్మాణం పనులు పూర్తి చేస్తామన్నారు, 40 వేల కోట్ల పనులు త్వరితగతిన నిర్మాణం చేపడతామని, పూర్తికాని పనులను వచ్చే సీజన్లో పూర్తి చేస్తామని ఎన్ఎస్ పి డిఈ అమరేందర్ రెడ్డి తెలిపారు

# కల్మలచెరువు టు గానుగుబండ బీటీ రోడ్డు పనులు ప్రారంభం

*గరిడేపల్లి, జూన్ 9, ప్రభాతవార్త*

:మండలంలోని కల్మలచెరువు నుంచి గానుగుబండ మీదుగా సర్వారం గ్రామానికి బీటీ రోడ్డు పనులను సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ బీటీ రోడ్డుకు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో రెండు కోట్ల 80 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. కల్మలచెరువు గ్రామం నుంచి నిర్మిస్తున్న ఈ రోడ్డు ద్వారా గానుగబండ మీదుగా కొండాయగూడెం సర్వారం హుజూర్నగర్ వరకు ప్రజలు వెళ్లేందుకు వీలవుతుంది అన్నారు. ప్రస్తుతం కల్మల్ చెరువు



నుంచి హుజూర్నగర్ కు వెళ్లాలంటే గరిడేపల్లి మీదుగా వెళ్లాల్సి వస్తుందని, ఇప్పుడు కల్మలచెరువు నుంచి సర్వారం వరకు నిర్మించే ఈ బీటి రోడ్డు తో ప్రజలు సులభంగా హుజూర్నగర్ వెళ్లే అవకాశం కలిగిందన్నారు. ప్రధానంగా రైతులకు ఈ రోడ్డు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతుల విజ్ఞప్తిని దృష్టిలో పెట్టుకొని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి ఈ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ రోడ్డు నిర్మాణంతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి కల్మలచెరువు ప్రజలు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో కల్మలచెరువు గ్రామ శాఖ అధ్యక్షులు మీసాల యోహాన్, మాజీ ఎంపీటీసీలు మూలగుండ్ల సైదిరెడ్డి, గుండ్లసత్యనారాయణరెడ్డి, హుజూర్నగర్ నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బచ్చలకూరి కృష్ణ ప్రసాద్, నాయకులు ప్రేమ్ కుమార్, అనిల్ రెడ్డి, లక్ష్మయ్య, నాగేష్, నరసింహారావు, రాము, రాములు, సైదులు, తిరపయ్య, ఆదిమల్ల సైదులు తోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

*గరిడేపల్లి, జూన్ 9, ప్రభాతవార్త*

:గ్రామపంచాయతీ కార్యదర్శుల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో ఎంపీడీవో సరోజ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీల పరిస్థితి ఇబ్బందికరంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి నెల నిర్వహణ ఖర్చుల నిధులు కూడా మంజూరు చేయకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు తెలిపారు. వీధి దీపాలు నిర్వహణ తాగునీటి అవసరాలు, ట్రాక్టర్ డీజిల్ ఖర్చులు ఇలాంటి రోజువారి ఖర్చులను కూడా భరించలేకుండా ఉన్నామని తెలిపారు. గత కొంతకాలంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో దుకాణాలలో అవసరమైన సామాగ్రిని చేస్తున్నామని, వాటి బిల్లులు చెల్లించకపోవడంతో వారు సామాగ్రి అందించడం లేదని దీంతో మా సొంత డబ్బులు ఖర్చు చేసి గ్రామపంచాయతీ విధులను నిర్వర్తిస్తున్నట్టు వారు తెలిపారు. ప్రభుత్వం వెంటనే రోజువారి నిర్వహణ ఖర్చులను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను కూడా తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇకనుంచి గ్రామ పంచాయతీల పరిధిలో ఆర్థికపరమైన విధులను నిర్వహించే పరిస్థితిలో తాము లేమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ నిజామాబాద్



జిల్లాల్లో ఆన్లైన్ ఆధర్ విషయంలో పంచాయతీ కార్యదర్శులకు అందించిన మెమోలను ఉపసంహరించుకోవాలని వారి డిమాండ్ చేశారు. వీటితోపాటు పంచాయతీ కార్యదర్శులకు సంబంధించిన అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే వాటిని పరిష్కరించి అవసరమైన నిధులను మంజూరు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు శివ, రమ్య, నాగేశ్వరరావు, రేణుక, శ్రీనివాస్, లత తో పాటు పలువురు కార్యదర్శులు పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వంలో అభివృద్ధి పథంలో దేశం ...


*నేరేడుచర్ల జూన్ 9 ప్రభాతవార్త*

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు చింతకుంట్ల రాజేష్ రెడ్డి అన్నారు.సోమవారం మండల, పట్టణ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణలో కూడా బిజెపి వస్తే డబుల్ ఇంజన్ సర్కార్ తో తెలంగాణలో పేద, మధ్య తరగతి వర్గాల వారికి అన్ని సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు.పార్టీలో నిత్యం పనిచేస్తున్న కార్యకర్తలకు మరియు సీనియర్లకు మండల కార్యవర్గంలో ప్రాముఖ్యత ఉంటుందని ఆ కోణంలో ఎంపిక జరుగుతుందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఆయనను ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, జిల్లా కౌన్సిల్ మెంబర్ పార్థనబోయిన విజయ్ కుమార్, అంబటి నాగేశ్వర్ రావు, పల్లెపంగ



వీరబాబు, దిద్దకుంట్ల విజయ్ రెడ్డి గొడ్డేటి పవన్ కుమార్, కొప్పుల రాంరెడ్డి, ఆకుల జగతయ్య , ఉప్పెల్లి ప్రవీణ్, నందిపాటి హిందూజ, బాలు నాయక్, పుల్లెంల సతీష్ , బండ్ల సైదులు, నంద్యాల వెంకట్ రెడ్డి, జానకి రాములు, జగదీశ్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త



## మంత్రి ఉత్తమ్ సహకారంతో ఆలయానికి మరో 50 లక్షలు

*పాలక వీడుజూన్ 9 ప్రభాతవార్త*



ప్తాలకవీడు మండలం గుడుగుంట్ల పాలెం గ్రామంలోని శ్రీ సీతారామ స్వామి, పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయానికి రాష్ట్ర పౌరసత్రాల నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మరో రూ 50 లక్షల అభివృద్ధి నిధులు మంజూరు కానున్నాయని పాలక వీడు మాజీ జెడ్ పి టి సి మాలోత్ బుజ్జి మోతిలాల్ నాయక్ సోమవారం తెలిపారు. సుమారుకోటి రూపాయల పైచిలుకు వ్యయంతో నిర్మించిన ఈ దేవాలయంలో వసంత మండపం , యాగశాల స్టీల్ గ్రిల్స్, ఫ్లోరింగ్ నిర్మాణం కొరకు గ్రామ ప్రజల సహకారంతో మ్యాచింగ్ గ్రాంట్ క్రింద రూ 10 లక్షలు దేవస్థానం ఖాతాలో జమ చేయగా సిజిఎఫ్ నిధుల నుండి రూ 50 లక్షలు మంజూరి చేయాలని స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర భారీ నీటిపారుదల , పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమద ఉత్తమ్ కుమార్ రెడ్డి సిఫారసు చేసిన లేఖతో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు ను కలిసి అందజేసి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు. ఈ నిధులతో దేవాలయం అన్ని హంగులతోసర్వాంగ సుందరంగా నిర్మించబడుతుందని నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి పాలకీడు ప్రజల తరఫునకృతజ్ఞతలు తెలిపారు.

## భూభారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

*నేరేడుచర్ల జూన్ 9 ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం అమలు చేస్తున్న భూభారతి రెవిన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సురిగి సైదులు అన్నారు. సోమవారం మండలంలోని ఫత్తెపురం గ్రామంలో భూభారతి రెవిన్యూ సదస్సును ప్రారంభించిన సందర్భంగా మాట్లాడారు. భూ సమస్యలను పరిష్కరించడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తుందన్నారు. దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈనెల 18 వరకు అన్నీ గ్రామాల్లో భూభారతి రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నందున ఏదైన సమస్య ఉంటే ప్రశాంతమైన వాతావరణంలో సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ తాహసిల్దార్ మోనిక, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయభూముల కౌలు బహిరంగ వేలం

*హుజూర్నగర్ రూరల్,జూన్9,ప్రభాతవార్త:*

హుజూర్నగర్ మండలం లింగగిరి లోని శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానము వారి ఆధీనంలో ఉన్న వ్యవసాయ భూములను రైతులకు వేలం ద్వారా కౌలుకు ఇవ్వనున్నట్లు ఆలయ ఈవో గుజ్జుల కొండారెడ్డి సోమవారం ప్రకటనలో తెలిపారు.గ్రామంలోని సర్వే నెంబర్లు 241/1,253/4,256/2,257/2 లోని 4 ఎకరాల 38 గుంటలు తరిభూమి,శ్రీనివాసపురం లోని 527 సర్వే నెంబరు లోని ఒక ఎకరం 24 గుంటలు ఖుష్కి వ్యవసాయభూమిని 2025-26 నుండి 2026-27 రెండు సంవత్సరములకు కౌలుకు ఇవ్వటానికి ఈనెల 18న ఉదయము 10.00 ల నుండి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆద్వర్యంలో దేవాలయ వ్యవసాయ భూముల వద్ద దేవాదాయశాఖ పర్యవేక్షణాధికారి,స్థానిక ధర్మకర్తల మండలి సమక్షములో బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు డిపాజిట్ చెల్లించి వేలములో పాల్గొనవచ్చు అన్నారు.పూర్తి వివరములకు దేవాలయ పనివేళల్లో కార్యాలయంలో సంప్రదించాలని ఆలయ ఈవో గుజ్జులకొండారెడ్డి కోరారు.

# కాంగ్రెస్ పాలనలో పేదింటి కల సహకారం: బీర్ల

**తుర్కపల్లి, జూన్ 9 (ప్రభాత వార్త**

కాంగ్రెస్ ప్రభుత్వ హయాములో పేదింటి కల సహకారమయిందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో రంగా కన్వెన్షన్ హాల్లో మండలానికి చెందిన 276 మందికి ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్లను ,133 కళ్యాణ లక్ష్మి షాదీ ము చెక్కులను పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తున్నానని అన్నారు. తుర్కపల్లి మండలంలో ఎస్సీ, ఎస్టీలు అధికంగా ఉన్నారని ఇందిరమ్మ ఇండ్లను నాలుగు దఫాలుగా అందజేస్తామని అన్నారు. నియోజకవర్గానికి ప్రభుత్వం 3500 ఇండ్లను మంజూరు చేసిందని అందులో 500 ఇండ్లను తుర్కపల్లి మండలానికి అందజేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు రాని వాళ్ళు అధైర పడవద్దని నాలుగు దఫాలుగా అందజేస్తామని అన్నారు. జూన్ 6న తుర్కపల్లి మండలంలో ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసిన నాయకులు, మహిళలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సభను విజయవంతం చేసినందుకు అందరికీ రుణపడి



ఉంటారని అన్నారు . చిరకాల వాంఛ గంధ మల్ల ప్రాజెక్ట్ ,మండలంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, రెండు వేల మంది విద్యా పేద విద్యార్థులు చదివే పాఠశాల ఇరవై ఎకరాల్లో నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల రెండు నుంచి మూడు నెలల్లో పూర్తి చేసుకోవాలని, నాలుగు విడతలుగా ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు ఆరు లక్షల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. పైరవీలకు తావు లేదని ఎవరిని నమ్మి మోసపోవద్దని అన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి తీరుతామని అన్నారు. వానాల మరిలో ఇల్లు కోల్పోయిన వారికి ఇండ్లను అందజేస్తామని అన్నారు. మరో మూడు దఫాలుగా ప్రభుత్వం అందించే ఇండ్లలో మండలానికి 1500 ఇండ్లను అందజేస్తామని అన్నారు. మండలంలో ఇల్లు లేని వారందరికీ అందజేస్తామని అన్నారు. ప్రతి మహిళను కోటీశ్వరులుగా చేస్తామని వడ్డీ లేని రుణాలను అందజేస్తామని అన్నారు. ప్రభుత్వం అన్ని విధాలుగా ముందుకు పోతుందని, 8 మండలాల్లో తుర్కపల్లి మండలం క్రమశిక్షణకు పెట్టింది పేరని మిగతా మండలాలు చూసి నేర్చుకోవాలని అన్నారు. ఏ పథకమైన మహిళల పేరు మీద ఇస్తామని ఆదర్శవంతమైన మండలంగా తీర్చిదిద్దుతామని అన్నారు. చివరి లబ్ధిదారుని వరకు లబ్ది పొందేలా కృషి చేస్తానని అన్నారు. పార్టీలకు అతీతంగా కలిసి అభివృద్ధి పథంలో నడవాలని అన్నారు. గత ప్రభుత్వంలో ఒక ఇల్లు, ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. ఇది ప్రజా పాలన ప్రజల పాలన అందరికీ అందుబాటులో ఉన్న ప్రభుత్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ మోతిలాల్, తహసీల్దార్ దేశనాయక్ ,ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు

# యాదగిరి గుట్ట వార్త

## జైనాలయాన్ని సందర్శించిన శిక్షణ ఐఏఎస్ లు.

**.ఆలేరు జూన్ 9 (ప్రభాతవార్త**



తెలంగాణ కేడర్ కు 2024 బ్యాచ్ చెందిన ఆరుగురు శిక్షణ ఐఏఎస్ అధికారులు ఆదివారం కొలనుపాక జైన దేవాలయాన్ని సందర్శించారు. ఆలయంలో కొలువైన మహావీరుడు, వృషభదేవ్, నేమినాథకు పూజలు నిర్వహించారు ఆలయ ప్రాశస్త్యాన్ని అడిగి తెలుసుకున్నారు తెలంగాణ దర్శనం లో భాగంగా జైన దేవాలయాన్ని సందర్శించామని శిక్షణ ఐఏఎస్ అధికారులు ప్రణీత కుమార్, పౌలోమి చెప్పారు.ఈ కార్యక్రమం లో భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డి, ఆలేరు వి. తహసీల్దారు, అంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**ఆలేరు జూన్ 9 (ప్రభాతవార్త**

పేద ప్రజల కోసం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం ఆలేరు లోని ఏఎస్ఆర్ గార్డెన్ లో బిజెపి మండల పట్టణ శాఖ ఆధ్వర్యంలో 11 ఏళ్ల మోదీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులపై ఏర్పాటుచేసిన కార్యశాల కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాక భారతదేశ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఏనాడు ప్రజా సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. మోదీ చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయాలని ఆయన అన్నారు. దేశ రాష్ట్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు మండల పార్టీ అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్ బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్డెమాన్ నరేందర్ ఓ బి సి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, జిల్లా అధికార ప్రతినిధి తునికి దశరథ,



బీజేవైఎం రాష్ట్ర నాయకులు చంద్రమౌళి, మహిళా మోర్చా మండల అధ్యక్షులు శేషత్వం అర్చన, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి తీరాల శంకర్, జిల్లా నాయకులు సూతగాని రాజు, మండల ఉపాధ్యక్షులు సురేష్, నాయకులు నరసింహారెడ్డి, సుంకరి సృజన్, శీ. అమరేందర్, వడ్డేపల్లి కిషన్ గాదే వాసు గజరాజుల శంకర్, జి పరశురాములు, వెంకటేష్, కాంద్రజు శ్రీను, సారయ్య కృష్ణమూర్తి కోల సందీప్ కిషోర్ శివ సంతోష్ చింతకింది భాస్కర్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

## భరోసా ఇస్తున్నాం నమ్మకం ఉంచండి



**రాజాపేట జూన్ 9 (ప్రభాతవార్త**

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తామని, క్రమశిక్షణ గలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దుతామని భరోసా ఇస్తున్నాం, ప్రభుత్వ పాఠశాల ల పై నమ్మకం ఉంచాలని రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్ అన్నారు. సోమవారం మండలంలో అనేక పాఠశాలలతో పాటు పాముకుంట గ్రామంలో బడిబాట గ్రామసభ నిర్వహించిన సందర్భంగా మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కావాలంటే విద్యార్థుల నమోదును తప్పనిసరిగా పెంచాలని ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అనేక ఉచిత వసతులు కల్పిస్తూ, మౌలిక వసతులు మెరుగు పరుస్తున్నారని, వినియోగించుకోవాలన్నారు. పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల విద్యాభివృద్ధికి గ్రామ సభ ద్వారా తగిన సూచనలు , సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి చంద్రారెడ్డి, కార్యదర్శి ఆంజనేయులు, ఉన్నత,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యానంద్, ధనలక్ష్మి, గ్రామ ప్రముఖులు ఎడ్ల నరేష్ రెడ్డి , రంగా నరేష్ గౌడ్, నవీన్ చంద్రారెడ్డి, రాజు , అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోడీ ప్రజావ్యతిరేక విధానాలను అరికట్టాలి

**యాదగిరిగుట్ట జూన్ 9 (ప్రభాతవార్త:**

దేశంలో నరేంద్రమోడీ పదేండ్ల పాలనలో మోడీ గోదీ మీడియా అరాచక ప్రచారం దేశ మేలుతోందని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం సాయిబాబు అన్నారు. సోమవారం యాదగిరిగుట్టలో జిల్లా రాజకీయ శిక్షణ తరగతుల్లో మాట్లాడుతూ అభివృద్ధి కన్నా ప్రజాస్వామిక విధానాలు రాజ్యమేలుతున్నాయని అమెరికా తరహాలో అధ్యక్ష పాలన వైపు బిజెపి ప్రభుత్వం దేశంలో ప్రయత్నం చేస్తుందని వారు





అన్నారు. భారతదేశానికి ఆత్మగా ఉన్న రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలని కుట్ర బిజెపి చేస్తుందని దాన్ని తిప్పి కొట్టాలని ఆ బాధ్యత కమ్యూనిస్టుల మీద ఉందని వారు అన్నారు. 14 మంది ప్రధాన మంత్రులు 50 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేస్తే 15వ ప్రధానమంత్రిగా ఉన్న నరేంద్ర మోడీ 170 లక్షల కోట్ల రూపాయలు అప్పు చేశారని వారు ఎద్దేవ చేశారు. భారతదేశం ఆకలి సూచీలో 104 స్థానంలో ఉంటే దీన్ని ఏరకంగా అభివృద్ధి అనాలి అని వారు ప్రశ్నించారు. నరేంద్ర మోడీ రాకముందు 100 మంది శతకోటీశ్వరులు ఉంటే ప్రస్తుతం 200 మంది ధనికులు అభివృద్ధి అయ్యారని ధనికుల అభివృద్ధి గురించి జపం చేస్తున్న మోడీ పేదల అభివృద్ధిపై దృష్టి లేదని వారన్నారు. ప్రజల అభివృద్ధిని మరిచిన పాలకులు ఎంతోమంది కాలగర్భంలో కలిసిపోయారని బిజెపికి నరేంద్ర మోడీకి అదే గతి పడుతుందని వారు అన్నారు. ఒకవైపు ప్రపంచం అంతా శాస్త్రీయంగా అభివృద్ధి అవుతుంటే మన దేశం మాత్రం మూఢాచారాలకు పెద్దపీట వేస్తూ బిజెపి పాలన చేస్తుందని వారన్నారు. అదేవిధంగా దేశంలో భద్రతా లోపం వల్ల మహాగన్ దాడి 21 మంది నాయకులైన ప్రజల ప్రాణాలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రధాన బాధ్యత వహించాలి కానీ చూసి చూడనట్లుగా ఉగ్రదాడిని చూసిన మోడీ నిరంకుశ పాలనకు నిదర్శనంగా కనిపిస్తుందని, అదేవిధంగా మణిపూర్ రాష్ట్రంలో జరిగిన మహిళలపై దాడి బిజెపి పాలిత రాష్ట్రాలలో రోజురోజుకు మహిళల పట్ల గృహహింస దాడులు పెరిగిపోతున్నాయని వారన్నారు. మోడీ పాలన వ్యతిరేకంగా దేశభక్తులంతా పోరాటాలకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. శిక్షణ తరగతుల ప్రారంభ



సూచికగా జెండా ఆవిష్కరించిన పార్టీ మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి. అనంతరం ప్రారంభ సభ అధ్యక్షులుగా పట్టణ కార్యదర్శి నూకల భాస్కర్ రెడ్డి, కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జెల్లెల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసచారి, జిల్లా కమిటీ సభ్యులు, యాదగిరిగుట్ట నాయకులు ఎస్.కె లతీఫ్, కాల్లే స్వామి, జోగు శ్రీనివాస్, ఎస్. కె షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ స్వామివారి కల్యాణోత్సవం

**రాజాపేట జూన్ 9 (ప్రభాతవార్త**



రాజపేటకు చెందిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్ భాగ్యలక్ష్మి దంపతులు సోమవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి నిత్య కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండపైన కళ్యాణోత్సవంలో పాల్గొన్న అనంతరం ప్రధానాలయంలోని స్వయంభుల దర్శనం చేసుకున్నారు. ఆలయ అర్చకులు గోత్రనామాలతో పూజలు జరిపి వేద ఆశీర్వచనము అనంతరం తీర్థప్రసాదాలు అందజేసి ప్రత్యేక శాలువాతో సత్కరించారు.

## జాల, రఘునాథపురంలో భూభారతి సదస్సు

**రాజపేట, జూన్ 9 (ప్రభాతవార్త**

రాజపేట మండలం రఘునాథపురం, జాల గ్రామాలలో సోమవారం భూభారతి రెవెన్యూ సదస్సులు జరిగాయి. జాల గ్రామంలో తహసీల్దార్ ఇంద్రకర్ అనిత బృందం కార్యక్రమాన్ని నిర్వహించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించగా రఘునాథపురం గ్రామంలో నాయబ్ తహసీల్దార్ షేరి వెంకటేశ్వర్ రెడ్డి బృందం గ్రామసభను కొనసాగించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందుతుంది



తుంగతుర్తి . జూన్ 9.

మండల పరిధిలోని కర్విరాల కొత్తగూడెం గ్రామంలో జడ్.పి.హెచ్.ఎస్, పిఎస్ కొత్తగూడెం ఆధ్వర్యంలో నిర్వహించిన బడివాడ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాలలో అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక వ్యక్తిగత శ్రద్ధ ఉంటుందని అన్నారు.విశాలమైన తరగతి గదులు, ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, సైన్స్ ల్యాబ్ ,గ్రంధాలయాలు, స్త్రీ, పురుషులకు వేరు వేరు మూత్రశాలలు ,మరుగుదొడ్లు ఉన్నాయని అన్నారు.ఉదయము సాయంత్రము వేల ప్రత్యేక తరగతులు నిర్వహించబడతాయని. దీంతోపాటుగా ఉచిత పాఠ్య పుస్తకాలు ,రెండు జతల యూనిఫాం మరియు మధ్యాహ్నా భోజనం కూడా లభించునని. తెలియజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలని ప్రభుత్వ పాఠశాలలో చేర్చాలని కోరినారు .ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ మరియు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధీర్ రెడ్డి ఉపాధ్యాయులు ప్రభాకర్ ,రాకేష్ ,మహమ్మద్ ఆసరా పర్వీన్ ,నాగేశ్వరి అంగన్వాడి టీచర్ శారద తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధులు రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా వుంచుకోవాలి



సూర్యాపేట టౌన్, జూన్ 09,

:రానున్న వర్షా కాలం దృష్ట్యా ప్రజలు తమ పరిసరాలలో మరియు ఇండ్లలో నీరు నిల్వ లేకుండా పరిశుభ్రంగాఉంచుకోని సీజనల్ వ్యాధులు రాకుండా చూసుకోవాలి అని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాస్ అన్నారు,సోమవారం 100 రోజుల ప్రణాళికలో భాగంగా వార్డు నెంబర్ 8 విలీన గ్రామ పంచాయితీ కుసుమ వారి గూడెం నందు సమావేశము నిర్వహించుట జరిగింది.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఇంటి ప్రజలు తమ ఇండ్ల లోని చెత్తను తడి పొడి చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలి అని, మురికి కాలువలలో రోడ్ల పై చెత్త వేయవొద్దు అని ర్యాలీ నిర్వహించారు,వీధి కుక్కల పట్ల జాగ్రత్త వహించి చిన్న పిల్లలను కుక్కల వొద్దకు వెళ్లకుండా చూడాలి అన్నారు, పెంపుడు కుక్కలకు టీకా లు వేయించి మెడకు బెల్ట్ ఏర్పాటు చేయాలి అన్నారు,అనంతరం వార్డ్ కు నీటిని సరఫరా చేయు పైపు నుండి నీటిని తీసుకొని క్లోరినేషన్ టెస్టింగ్ చేశారు, నిరుపేద మహిళలను గుర్తించి వారిని స్వయంసహాయక సంఘముగా ఏర్పాటు చేసుకొనుటకు ప్రతిపాదనలు తీసుకున్నారు,చిరు వ్యాపారులను గుర్తించి వారిని స్ట్రీట్ వెండర్ గ్రూప్ గా తయారు చేసుకొన వలసిందిగా ప్రోత్సహాయించి దీని వల్ల జరిగే లాభాలను ,ఉపయోగాలను వివరించారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి.ఇ.సత్యారావు , సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ ,ఎన్విరాన్ మెంట్ ఇంజనీర్ శివ ప్రసాద్, వార్డ్ అధికారి యాశ్వంత్ దొర , సయ్యద్ సమ్మి, టీఎంసీ శ్వేత,గుండు నాగరాజు, జవాన్ శ్రవణ్ మెప్మా సిబ్బంది,పారిశుద్ధ్య ,నీటి సరఫరా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# వైద్య ఆరోగ్యశాఖలో డిప్యూటేషన్ల పేరుతో జరుగుతున్న దందాను అరికట్టాలి

సూర్యాపేట టౌన్, జూన్ 09, ప్రభాతవార్త:



జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో డిప్యూటేషన్ల పేరుతో జరుగుతున్న దందానుఅరికట్టాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు గట్ల రమాశంకర్ ప్రభుత్వాన్ని కోరారు . సోమవారం జిల్లా పార్టీ నాయకులతో కలిసి జిల్లా కలెక్టర్ కు ఈ మేరకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రమాశంకర్ మాట్లాడుతూసూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో గత కొంతకాలంగా అవినీతి కథనాలు వినిపిస్తున్నాయనీ, మండల ఆఫీసర్లుగా ఉండాల్సిన డాక్టర్లు పలు ప్రోగ్రాములకు జిల్లా అధికారిగా డిప్యూటేషన్ లో చలామణి అవుతున్నారనీ తెలిపారు.గత కొన్ని ఏండ్లుగా వైద్యశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు అధికార పార్టీ నాయకులతో, క్యాంపు కార్యాలయంలోతిరుగుతూ అక్రమాలకు పాల్పడ్డారనీ ,పైరవీలతో వారికి అనుకూల మైన వారిని డిప్యూటీషన్ వేయించుకొని క్రిందిస్థాయి ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు.సూర్యాపేట వైద్య ఆరోగ్యశాఖలో అన్ని రకాల డిప్యూటేషన్లను రద్దు చేయాలని, అన్ని రకాల ప్రోగ్రాముల బడ్జెట్ లపై సమగ్ర విచారణ జరిపించాలని అవినీతికి పాల్పడ్డ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు జనసమితి జిల్లా అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి ,ఎస్ సి సెల్ జిల్లా అధ్యక్షులు బచ్చలకూరి గోపి,విద్యార్థి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్ జిల్లా నాయకులు. సుమన్ సతీష్ ,వెంకట్, చంద్రం తదితరులు పాల్గొన్నారు..




## భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

తుంగతుర్తి. జూన్ 9. ప్రభాతవా ర్త



సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులని తహశీల్దార్ దయానందం అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంపటి, గొట్టిపర్తి గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సులలో పాల్గొని మాట్లాడుతూ భూభారతితో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. వెంపటి252, గొట్టిపర్తి111 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ జోహార్, శ్రవణ్, మహేశ్, రాము పాల్గొన్నారు.

## ఫిర్యాదులు చట్ట పరిధిలో పరిష్కారం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట



)శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కరిస్తూ బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదుల పై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ కె .నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పిర్యాదు దారులతో మాట్లాడి వారి అర్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పిర్యాదుదారులకు బరోసా కల్పించాలని, ప్రతి అంశాన్ని చట్ట పరిదిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు.

# మావోయిస్టు పార్టీతో శాంతి చర్చలు జరపాలి

### ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)

ఆపరేషన్ కగార్ పేరట సాగిస్తున్న హత్యాకాండను వెంటనే ఆపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు వి. కోటేశ్వరరావు అన్నారు. సోమవారం వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆపరేషన్ కగార్ ను నిలిపివేయాలని, మావోయిస్టు పార్టీతో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ నుండి కొత్త బస్టాండ్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం జగ్జీవన్ రావ్ విగ్రహం వద్ద నిర్వహిస్తున్న రాస్తారోకోను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు వామపక్ష పార్టీల నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. రాస్తారోకో చేస్తున్న వామపక్ష నాయకులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల వరుస కాల్పుల మూలంగా చత్తీస్ఘడ్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా 27మందిని ఎన్కౌంటర్ చేశారని, ఆది మరవక ముందే మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సుధాకర్ ను దారణంగా కాల్చి చంపారని అన్నారు.అనేక రాజకీయ పార్టీలు, సంఘాలు, సంస్థలు మావోయిస్టులతో చర్చలు జరిపే విషయాన్ని పరిశీలించాలని పలు విజ్ఞప్తులు చేశాయన్నారు. మావోయిస్టు రాజకీయలతో భిన్నాభిప్రాయం ఉన్నప్పటికీ వారితో వెంటనే చర్చలు జరపాలని, పారామిలటరీ దాడులను ఆపివేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వరుసగా జరుగుతున్న ఎన్కౌంటర్ పై సుప్రీంకోర్టు సెట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని కోరారు. మావోయిస్టులతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాలన్నారు. అటవీ సంపద, ఖనిజాలు, వనరులు, భూమిని అంబానీ, ఆదాని వంటి కార్పోరేట్ సంస్థల అధిపతులకు అప్పగించడం కోసమే ఆపరేషన్ చేపట్టిందని విమర్శించారు. శాంతి భద్రతల సమస్యగా సృష్టించి బూటకపు ఎన్కౌంటర్ లు చేస్తున్నారని అన్నారు. ఆర్థిక, రాజకీయ, సామాజిక, సాంస్కృత సమస్యగా పరిగణించి చర్చల ద్వారా పరిష్కరించాలని సూచించారు. శాంతి అంతకుముందు అరెస్టు చేసిన నాయకులను వ్యక్తిగత పూచి కత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టి పెళ్లి సైదులు, కోట గోపి, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గంట నాగయ్య, కునుకుంట్ల సైదులు, బొడ్డు శంకర్, పోలే బోయిన కిరణ్, దేశోజు మధు, దాసరి శ్రీను, నల్లగొండ నాగయ్య, సామ నర్సిరెడ్డి, బొల్లె వెంకన్న,ఉదయగిరి,ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు గుంజలూరి కోటయ్య, బహుజన మహాసభ రాష్ట్ర నాయకులు నారబోయిన వెంకట్ యాదవ్, రైతాంగ సమితి జిల్లా నాయకులు నల్లెడ మాధవరెడ్డి, సామాజిక అధ్యయన వేదిక అధ్యక్షులు ఎల్ భద్రయ్య, సిపిఎం జిల్లా నాయకులు మేకన బోయిన శేఖర్, వీరబోయిన రవి, జె నరసింహారావు, కొప్పుల రజిత, వల్లపు దాసు సాయికుమార్, ఎల్గూరి గోవింద్, నాగిరెడ్డి శేఖర్ రెడ్డి, పందిరి సత్యనారాయణ రెడ్డి, మండల్ రెడ్డి వెంకట్ రెడ్డి, పిండిగా నాగమణి, మడ్డి అంజిబాబు, రణపంగా కృష్ణ, నల్ల మేకల అంజయ్య, అర్వపల్లి లింగయ్య, కామల్ల లింగయ్య, నారాయణ వీరారెడ్డి గుండాల పుల్లయ్య, గుంజ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి దేవాలయ పదో వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

*చౌటుప్పల్, జూన్ 9 ప్రభాతవార్త*

చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయ పదో వార్షికోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఆలయ ప్రతినిధులు కోరారు. సోమవారం ఆలయ ఆవరణలో వార్షికోత్సవ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ నెల 10,11 రెండు రోజుల పాటు ఉత్సవాలను నిర్వహించడం జరుగుంతుందని తెలిపారు. మంగళవారం ఉదయం సుప్రభాతం, గోపూజ, గణపతి పూజ, స్వస్తి పుణ్యావాచనం, ధ్వజారోహణ తదితర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతందన్నారు. 11న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి కళ్యాణోత్సవం సాయంత్రం శ్రీ అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు, మహా పడిపూజ బజన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, మొగుదాల రమేష్‌గౌ, సుర్వి నర్సిహా, తిరందాసు జగన్, ఉప్పు ఆంజనేయులు,



అంతటి రాము, సుక్క సుదర్శన్, కర్నాటి శ్యాం కుమార్, బొడ్డు రాజేందర్‌రెడ్డి, ఆలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి, ఆంజనేయ చారి, కాసోజు మధు తదితరులు పాల్గొన్నారు.

# సమూన్నత వ్యక్తిత్వం, సౌశీల్యమును విద్యార్థుల్లో పెపొందించాలి

**ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి**

*చౌటుప్పల్, జూన్ 9 ప్రభాతవార్త*

సమూన్నత వ్యక్తిత్వం, సౌశీల్యమును విద్యార్థుల్లో పెపొందించాలి, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సౌకర్యాలను తమ అనుకూలంగా మల్చుకుని ప్రతిభను ప్రదర్శించాలని చౌటుప్పల్ ఎసిపి పటోళ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్, పాలకుర్ల శివయ్యగౌడ్ స్మారక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో విద్యను అభ్యసించి అత్యద్భుత ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు జ్ఞాన దీప్తి పురస్కారంను ఎసిపి చేతుల మీదుగా సోమవారం అందజేశారు. ఆకర్షణలకు దూరంగా ఉండి మోబైల్ ఫోన్ల వినియోగడాన్ని తగ్గించాలన్నారు. చిన్నతనం



నుంచి చదువుపై ఏకాగ్రత సాధించి ఉన్నత స్థానాలు పొంది పుట్టిన జన్మభూమికి పేరు ప్రఖ్యాతులు తీసుకరావాలన్నారు. బడుగు రామస్వామి కమలమ్మ పౌండేషన్ చైర్మన్ బడుగు శ్రీరాములు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు పై శ్రద్ధ తగ్గించి సహజ మేదస్సు పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్ల శివయ్య ఫౌండేషన్ చైర్మన్ పాలకుర్ల మురళి, దబ్బటి శేఖర్, అక్షయ, పోలోజు రాజు, వెంకటాచారి తదితరులున్నారు.

# పేద ప్రజలకు ఎర్రజెండా అండ

*చౌటుప్పల్, జూన్ 9 ప్రభాతవార్త*

పేద ప్రజలకు ఎర్రజెండా ఎల్లవేళలా అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డిలు అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ సిపిఐ శాఖ మహాసభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాదించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణత్యాగంతో పదివేల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేసిన చరిత్ర కమ్యూనిస్టులదేనన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, వెంటనే సంబంధిత అధికారులు పరిష్కారం చేయాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిపిఐ కమిటీని కార్యదర్శిగా పగిళ్ల మోహన్‌రెడ్డి, సమాయ కార్యదర్శిగా ఉడత రామలింగంలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ




సమావేశంలో ఎస్.ఎ.రహమాన్, టంగుటూరి రాములు, బద్దుల సుదాకర్ యాదవ్, కొండూరు వెంకటేశం, బెదరకోట యాదయ్య, గంగనపల్లి నర్సింహా, పటేల్ నర్సిరెడ్డి, శ్రీను, దాసరి మనోహర్, బద్దుల తేజ, మహేశ్వరం యాదయ్య, బోయ మంకులు, రెగొండ భిక్షపతి, శివ తదితరులున్నారు.

# ఉద్యోగుల పై దాడి చేస్తే ఎవరిని ఉపేక్షించేది లేదు

*భువనగిరి, జూన్ 10 ప్రభాతవార్త:*

కలెక్టరేట్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న ఎం. కృష్ణ పై అకారణంగా దాడి చేసి చెప్పుతో కొట్టిన ఏఎస్ డబ్ల్యూ ఓ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ టీఎన్జీవో ఆధ్వర్యంలో రెవిన్యూ ఉద్యోగుల జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ నెల 2న కలెక్టరేట్ కార్యాలయం లో జరిగిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల తరువాత కలెక్టరు కార్యాలయ రెండో అంతస్తు వద్ద విధులు నిర్వహిస్తున్న యం. కృష అనే కలెక్టరు కార్యాలయ అటెండరు ఏ ఎస్ డబ్ల్యూ ఓ తారబాయి పరుష జలంతో తిట్టి గళ్ళ పట్టి రూమ్ లోకి లాక్కెళ్లి కట్టేసి చెప్పుతో బౌతికంగా దాడి చేసిందని, దాడికి పాల్పడిన తారబాయి పై తగు చర్య తీసుకోవాలసినదిగా కోరుతూ రెవిన్యూ ఉద్యోగ సంఘం జిల్లా నాయకులు , కలెక్టరు కార్యాలయ ఉద్యోగులు కలసి కలెక్టరు కు ఫిర్యాదు చేసినారు. ఈ కార్యక్రమంలో టిఎన్ జిఓ జిల్లా అధ్యక్షుడు ధరణికోట భగత్, కార్యదర్శి ఖదీర్ , రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీకాంత్, రామా రావు, ప్రియాంక, గణేష్ కలెక్టరు కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.






# కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను కలిసిన బిజెపి నాయకులు

*చౌటుప్పల్, జూన్ 9 ప్రభాతవార్త*



కేంద్ర హోం శాఖా సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఎంపీగా రెండో సారి ఎంపికై ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో చౌటుప్లప్‌కు చెందిన బిజెపి నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు బత్తుల జంగయ్యగౌడ్, ఉడుగు వెంకటేశం, ఊడుగు యాదయ్యగౌడ్, గట్టు మొగులయ్య తదితరులున్నారు.

# నూతన మంత్రులను కలిసిన రహీం షరీఫ్

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 9 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా నూతంగాన ప్రమాణ స్వీకారం చేసిన వాకిటి శ్రీహరి, లక్ష్మణ్‌కుమార్‌లను కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ నాయకులు ఎండి.రహీం షరీఫ్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి వారిని సత్కరించారు. సిఎం రేవంత్‌రెడ్డి సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలను మంత్రివర్గంలోకి తీసుకోవడం పట్ల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బాలిక కంటి చికిత్స కి ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే



*నాగారం జూన్ 09 ప్రభాత వార్త*

నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన బొబ్బలి కృష్ణ కుమార్తె కంటి చికిత్స కి సోమవారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ 250000 ఎల్ ఓ సి నీ హైదరాబాదులోని ఆయన నివాసం బాలిక తండ్రికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే అవకాశలను ప్రజలకు సద్విని చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పానుగంటి నరసింహారెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రామ్ రెడ్డి కల్లెట్లపల్లి రమేష్ బొడ్డు రమేష్ తదితరులు ఉన్నారు.

# సీపీఐ జిల్లా 4వ మహాసభలు విజయవంతం

*సూర్యాపేట టౌన్, జూన్ 09, ప్రభాతవార్త*




:జిల్లా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సీపీఐ జిల్లా మహాసభ విజయవంతమైందని ఈ మహాసభల్లో మూడోసారి తనను జిల్లా కార్యదర్శిగా ఎన్నిక చేసిన రాష్ట్ర కమిటీకి, నాయకులకు, కార్యకర్తలకు సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు. సోమవారం స్థానిక ధర్మభిక్షం భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 26న ఖమ్మంలో సీపీఐ 100 సంవత్సరాల ఉత్సవాలు జాతీయ మహాసభలు జరగనున్నాయని ఈ సభలకు 2లక్షల వరకు జన సమీకరణ చేస్తామన్నారు. ఈ మహాసభలకు జాతీయ, అంతర్జాతీయ వ్యాప్తంగా ప్రతినిధులు రానున్నారని తెలిపారు. సీపీఐ 4వ మహాసభలో గత కార్యక్రమాలను సమీక్షి ంచుకొని పలు అంశాలపై తీర్మానించడం జరిగిందన్నారు. సూర్యాపేట జిల్లాకు ధర్మభిక్షం పేరు పెట్టాలని, మున్సిపల్ కార్పోరేట్ ప్రాంతాల్లో ఉపాధి హామీని కొనసాగించాలని, జాబ్కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 200ల రోజులు పని కల్పించి రోజు కూలీ 700లు ఇవ్వాలన్నారు. కుల గణన చేపట్టి విద్య, వైద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలని, బీసీలకు 42 శాతం రిజర్వేసన్ కల్పించిన తరువాత స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. తెలంగాణాలో ప్రసిద్ధి చెందిన జాన్పద్కు బస్సు సౌకర్యం కల్పించాలని, స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు 80శాతం ఉద్యోగాలు కల్పించాలని మహిళ రిజర్వేషన్ బిల్లు అమలు చేయాలని, ప్రైవేట్ ఉద్యోగాల్లో రిజర్వేసన్లు అమలు చేయాలని, పోడుభూముల రైతులకు హక్కు పత్రాలు ఇవ్వాలని, ఎన్ఎస్పి కాలువల్లో పూడిక తొలగించాలని, హుజూర్నగర్ రామస్వామి గట్టుపై నిర్మించిన ఇండ్లను అర్హులకు ఇవ్వాలని, అన్ని నియోజకవర్గాల్లో 100 పడకల ఆసుపత్రులను ఏర్పాటు చేయాలని తీర్మాణించినట్లు తెలిపారు. అలాగే సీపీఐ సూర్యాపేట జిల్లా సమితి ప్రత్యేక ఆహ్వానితులుగా గన్నా చంద్రశేఖర్, కార్యదర్శిగా బెజవాడ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులుగా యల్లావుల రాములు, ధూళిపాళ ధనుంజయనాయుడు, మేకల శ్రీనివాస్, ఉసెల నారాయణరెడ్డి, యల్లంల యాదగిరి, మండవ వెంకటేశ్వర్లు, కంబాల శ్రీనివాస్, పోకల వెంకటేశ్వర్లు, బద్దం క్రిష్ణారెడ్డి, ఎస్.కె. లతీఫ్, దేవరం మల్లేశ్వరి, బత్తినేని హనుమంతరావు, బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు, కార్యవర్గ ఆహ్వానితులుగా ఎస్.కె.సాయిబెల్లిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంభశివరావు, జిల్లా నిర్మాణ సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, మహిళా నాయకురాలు దేశగని హేమలత , గురు స్వామి పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా తొట్ల ప్రభాకర్ గౌడ్ ఎన్నిక

*నూతనకల్.. జూన్ 09 ప్రభాతవార్త..*



మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యదర్శి తొట్ల ప్రభాకర్ గౌడ్ ను సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం జిల్లా కేంద్రంలో జరిగిన నాలుగవ మహాసభలలో కౌన్సిల్ సభ్యులుగా ప్రభాకర్ గౌడ్ ను ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని తెలుపుతూ నా ఎన్నికలకు సహకరించిన రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, నారాయణ, వెంకటేశ్వర్లు, ఏడుకొండలు, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## కందిబండలో భూ భారతి రెవిన్యూ సదస్సు

*మేళ్లచెరువు జూన్ 9 ప్రభాతవార్త*



మండలంలోని కందిబండ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం భూభారతి రెవిన్యూ సదస్సును నిర్వహించారు. సదస్సు ప్రారంభ సభలో తహసిల్దార్ నూకల రాజేందర్రెడ్డి మాట్లాడుతూ భూమి ఉన్న ప్రతి ఒక ్కరు భూ భారతి రెవిన్యూ సదస్సులను, భూ భారతి చట్టంను ఉపయోగించుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూభారతి చట్టం వల్ల కలుగు ప్రయోజనములు గురించి సుదీర్ఘంగా వివరించారు. గ్రామ ప్రజల నుంచి దరఖాస్తులను తీసుకున్నారు. అన్ని దరఖాస్తులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలలో డిప్యూటి తహసిల్దార్ లూనావత్ శ్రీధర్నాయక్, సీనియర్ అసిస్టెంట్ రామిడిజానకిరాంరెడ్డి, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు మహ్మద్ మో షన్ బాబా, హసావత్ సుశీల, తోకల వెంకటేశ్వం ర్లు, కాశయ ్య, మార్కుతోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామపెద్దలు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో అనేక సదుపాయాలు, సౌకర్యాలు

### - మండల విద్యాధికారి వెంకటరెడ్డి

*మేళ్లచెరువు జూన్ 9 ప్రభాతవార్త*

మండలకేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సారధ్యంలో బడిబాట కరపత్రాలతో ఇంటింటి ప్రచారం, ర్యాలీలు, పలు కార ్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విదా ్యర్థులకు అనేక సదుపాయాలు, సౌకర్యాలు లభిస్తునా ్నయని వివరించారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రూపాయి కూడా ఖర్చు లేకుండా మేలైన విద్యాబోధన, ఉన్నత విద్యావంతులైన ఉపాధ్యాయులచే తెలుగు మీడియం, ఇంగ్లీష్ మీడియం, కంపూ ్యటర్ ద్వారా డిజిటల్ క్లాసులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కంప్యూటర్ విద్యను అందిస్తున్నామని, రుచికరమైన, నాణ్యవంతమైన ఉచిత మధ్యాహ్నభోజనం, ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకములు, ఏకరూప దుస్తులు విద్యార్థులకు అందజేస్తున్నామని గ్రా మ ప్రజలకు వివరించారు. విద్యార్థులకు చదువులతోపాటు క్రీడలు, మంచి




ప్రవర్తన, క్రమశిక్షణ, సభ్యత, సంస్కారం, పెద్దలను గౌరవించే విధానము, దేశభక్తితో పా టు పలు విషయాలు నేర్పిస్తున్నామని గ్రామ ప్రజలంతా తమ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమాలలో పొనగండ్లనారపురెడ్డి, కొండా ఉఎందర్ం ావు, సత్య్ర పసాద్, శ్రీమ వాసరావుతోపాటు అనేక మంది ఉపాధ టీచర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విచారణ అధికారిగా భువనగిరి ఆర్డీవో

### జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు

*భువనగిరి, జూన్ 10 ప్రభాతవార్త*

:కలెక్టరేట్ కార్యాలయంలో అటెండర్ కృష్ణ పై దాడి చేసిన ఏ ఎస్ డబ్ల్యూఓ చర్యలు తీసుకోవాలని రెవిన్యూ ఉద్యోగులు సంఘ నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జిల్లా కలెక్టర్ విచారణ అధికారిగా భువనగిరి ఆర్డీవో కృష్ణారెడ్డిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. జూన్ 2న కలెక్టరేట్ రెండో అంతస్తులో జరిగిన దాడి ఘటనపై మూడు రోజుల్లోపు సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలంటూ జిల్లా కలెక్టర్ ఆర్డీవోను ఆదేశించారు

# యాదగిరిగుట్ట పైన శివాలయంలో ప్రత్యేక పూజలు

### మొక్కులు చెల్లించుకున్న భక్తజనులు

*... భువనగిరి, జూన్ 9ప్రభాతవార్త*

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి వారి క్షేత్రం కొండపైన శ్రీ పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో సోమవారం భక్తజనులు అధిక సంఖ్యలో మొక్కు పూజలు చెల్లించుకున్నారు. ఉదయం నుండి రాత్రి వరకు విశేష కార్యక్రమాలు జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో అర్చక బృందం పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాతః కాలంలో శ్రీ స్వామివారికి అభిషేక పూజలు, రుద్రాభిషేకం, రుద్ర హవనం, కల్యాణోత్సవం, సాయంకాలం సేవలు, ప్రదోషకాలంలో అభిషేక పూజలు జరగగా భక్తులు శ్రీ స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వయంభు అయిన రామలింగేశ్వర స్వామి వారి దర్శనం వల్ల కలిగే ఫలితాలను ఆలయ అర్చకులు వివరించారు. దర్శనం చేసుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ ్మనరసింహస్వామి



వారిని భక్తుల అధిక సంఖ్యలో దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసే మొక్కలు చెల్లించుకున్నారు. యాదగిరిగుట్ట శ్రీ లక్షి ్మ నరస్నిహ స్వామి వారి దేవస్థానం కు సోమవారం వచ్చిన ఆదాయం వివరాలు అధికారులు వివరించారు. రూ.30, 29, 916 వివిధ కైంకర్యాల ద్వారా ఆలయానికి ఆదాయం వచ్చినట్లు తెలిపారు.

## బిజెపి మండల కార్యవర్గ ప్రమాణ స్వీకారం

*నాగారం జూన్ 09 ప్రభాత వార్త*

నాగారం మండల బిజెపి నూతన కార్యవర్గం సోమవారం బిజెపి మాజీ కౌన్సిలర్ లక్ష్మీ ్మనారాయణ మాజీ మండల అధ్యక్షులు చిరంజీవి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల పార్టీ నూతన అధ్యక్షులు కుంభం కరుణాకర్ మాట్లాడుతూ సీనియర్ నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు నరసింగ వెంకన్న బి. సురేష్ బి కిరణ్ ప్రధాన కార్యదర్శులు పడమటింటి గిరి ప్రసాద్ వీరభద్ర మంగ పండ్ల కొమురెల్లి కార్యదర్శులు నోముల యాకు పేరాల చింటూ ఎల్లా చారి కోశాధికారి నీలం లింగయ్య వంగూరి మహేష్ భాష బోయిన యాదగిరి బంటు సోమేష్ గణేష్ వీరేష్ పచ్చిపాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.40 వేల సహాయం చేసిన ఆదివాసి హెల్ప్ లైన్.

*.ఇల్లందు టౌన్, జూన్ 9, ప్రభాతవార్త:*

ఆదివాసీ నేత తాటి రామారావు కుమార్తె 13 సంవత్సరాల మంజీరా కు ఆదివాసి హెల్ప్ లైన్ సంస్థ ఉద్యోగులు సోమవారం హైదరాబాదులో 40 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఖమ్మం జిల్లా, సింగరేణి మండలం పోలంపల్లికి చెందిన తాటి రామారావు కుమార్తె మంజీరా 8వ తరగతి చదువుతున్నది. గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ హైదరాబాదులోని పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నది. రెండు కిడ్నీలు పనిచేయకపోవడంతో వైద్యులు డయాలసిస్ కు చికిత్స చేస్తున్నారు

# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

*భువనగిరి ,జూన్ 10 ప్రభాతవార్త:*

వివిధ ప్రాంతాల ప్రజల సమస్యల నుండి వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 41 అర్జీలను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు తో కలసి స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు. అందులో రెవిన్యూ శాఖ 28, జిల్లా పరిషత్ 4, మున్సిపాలిటీ 3, జిల్లా పంచాయతీ శాఖ 2, హౌసింగ్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ, పశు వైద్య శాఖ, ఎస్సీ కార్పొరేషన్ శాఖలకు ఒక్కొకటి చొప్పున స్వీకరించడం జరిగిందన్నారు. వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ



శోభా రాణి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులపై దృష్టి సారించాలి

### గ్రౌండ్ వాటర్ రిసోర్స్ నివేదిక వెంటనే అందజేయాలి

### ప్రజావాణిలో 64 దరఖాస్తులుకలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పరిష్కరించాలని అధికారులకి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్ని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకి సేవ చేయటమే ఉద్యోగుల భాద్యత అని, అధికారులు ప్రజల కొరకు అందుబాటులో ఉండి పని చేయాలని ఒకవేళ విధుల పట్ల నిరక్ష ్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు సిబ్బందితో సమావేశం నిర్వహించి విధులు , రిజిస్టర్ ల నిర్వహణ, ఫైల్స్ సరైన పద్ధతిలో నిర్వహించెందుకు దిశా నిర్దేశం చేయాలని సూచించారు. భూ సమస్యలకి సమబందించిన ధరఖాస్తులు సమర్పించేందుకు జిల్లా స్థాయి ప్రజావాణి కి రావాల్సిన అవసరం లేదని జూన్ 20 వరకు ప్రతి గ్రామం లో రెవిన్యూ అధికారులచే రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని భూ సమస్యలు ఏమైనా ఉంటే ఆయా గ్రామాలలో జరిగే రెవిన్యూ సదస్సులు లో అన్ని డాక్యుమెంట్స్ జత చేసి ధరఖాస్తులు సమర్పించాలని సూచించారు. కోదాడ మండలం రామలక్ష్మీ ్మపురం గ్రామానికి చెందిన మీగడ నర్సింహారావు కుమారుడు చరణ్ కుమార్ భవిత కేంద్రం ద్వారా విద్యను బోధించాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. గ్రౌండ్ లెవెల్ వాటర్ ఎ స్థాయిలో ఉందో అటవీ శాఖ ద్వారా వర్షం నీటి వినియోగం, వ్యవసాయ శాఖ ద్వారా పంటలకి ఎంత నీరు వినియోగిస్తున్నారో, ఉద్యానవన శాఖ ద్వారా డ్రిప్, మైక్రో ఇరిగేషన్ వివరాలు, నీటిపారుదల ద్వారా చెక్ డ్యామ్ ల వివరాలు, ఆర్డబ్ల్యూఎస్ ద్వారా బోర్ వెల్స్ వివరాలు, ఇండస్ట్రీస్ ద్వారా పరిశ్రమలు ఎంత నీరు వినియోగిస్తున్నారు పంచాయతీరాజ్ మున్సిపాలిటీ లు గ్రౌండ్ వాటర్ రిసోర్స్ వివరాలు 15 రోజులలో సమర్పించాలని ఆదేశించారు. ప్రజావాణిలో భూ సమస్యలకి సంబందించి 31, ఎంపిడిఓలకి 11, హౌసింగ్ శాఖకి 4, సంక్షేమ శాఖకి సంబంధించి 3, మిగిలిన15 దరఖాస్తులు వివిధ శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 64 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు సంబంధిత అధికారులకి పంపటం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పి డి వి వి అప్పారావు, డిఇఓ అశోక్, డి పి ఓ యాదగిరి, సిపిఓ కిషన్, డి డబ్ల్యూ ఓ నరసిం హారావు, డి సి ఓ పద్మ వెల్ఫేర్ డీఎవో శ్రీధర్ రెడ్డి సంక్షేమ అధికారులు శంకర్ శ్రీనివాస్ నాయక్ జగదీశ్వర్ రెడ్డి, గఅధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎలక్ట్రికల్ బస్సులు రోడ్డెక్కాయి

### 45 ఎలక్ట్రికల్ బస్సులు ప్రారంభం

### అందుబాటులో 12 ఛార్జింగ్ బంకులు

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



ఎట్టకేలకు సూర్యాపేట డిపో నుండి ఎలక్ట్రికల్ బస్సులు రోడ్డెక్కాయి. మహాలక్షి ్మ పథకం ప్రవేశపెట్టిన తర్వాత బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య పెరిగింది. బస్సులన్నీ రద్దీగా మారడంతో ప్రభుత్వము ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని బస్సులను కొనుగోలు చేసుకుని ప్రయాణికుల ఇబ్బందులు తీరుస్తుంది. అందులో భాగంగానే ఎలక్ట్రికల్ బస్సులు కూడా ప్రభుత్వము ప్రవేశపెట్టి ప్రారంభించింది. సూర్యాపేట డిపోకు 79 ఎలక్ట్రికల్ బస్సులు కేటాయించగా సోమవారము 45 బస్సులను లాంఛనంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. దీంతో ప్రయాణికులు హర్షం ప్రకటిస్తున్నారు. ఎలక్ట్రికల్ బస్సు లు అందుబాటులోకి రావడంతో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. 79 బస్సులలో ఏడు డీలక్స్ బస్సులు, 72 ఎక్స్ ప్రెస్ లు ఉన్నాయి. సూర్యాపేట నుండి దేవరకొండకు 11 బస్సులు, సూర్యాపేట నుండి నల్లగొండకు ఐదు బస్సులు, సూర్యాపేట నుండి మాచర్లకు ఐదు బస్సులు, సూర్యాపేట నుండి హైదరాబాదుకు 20 ఎక్స్ ప్రెస్ లు, సూర్యాపేట నుండి హైదరాబాదుకు 7 డీలక్స్ బస్సులు, హనుమకొండకు 12, కోదాడకు నాలుగు, యాదగిరిగుట్టకు 10 బస్సులో ప్రతిరోజు నడుపుతారు. ఈ బస్సులన్నీ సూర్యాపేట నుండి ప్రారంభమవుతాయి. కుడివైపు, ఎడమవైపు రెండు సీట్ల చొప్పున మొత్తం 41 సీట్లు ప్రయాణికులకు కేటాయించగా డ్రైవర్ కు ఒక సీటు కేటాయించారు. మొత్తం 42 సీట్లు బస్సులో ఉంటాయి. సూర్యాపేట నుండి హైదరాబాద్ కు కేవలం డీలక్స్ బస్సులు మాత్రమే ప్రయాణిస్తాయి. ఎలక్ట్రికల్ బస్సుల ప్రారంభంతో ప్రయాణికులకు మరింత సౌకర్యం కలుగుతుంది. ఈ బస్సులకు చార్జింగ్ అవసరం ఉండడంతో సూర్యాపేటలో 12 చార్జింగ్ బంకులు ఏర్పాటు చేశారు. చార్జింగ్ బంకుల్లో బస్సులకు చార్జింగ్ పెట్టి నడిపిస్తారు. ఇందుకు ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశారు. డ్రైవర్లకు శిక్షణ కూడా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వము తెలంగాణ ఆర్టీసీలో వినూత్న సంస్కరణలకు శ్రీకారం చుడుతూ ఆర్టీసీ ఆదాయాన్ని పెంచుకునేలా



# శ్రీస్వయంభు శివలింగమునకు వైభవంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు జూన్ 9 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంబ ుఃలింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సందర్భంగా శ్రీస్వయంభు శివలిం గమునకు ఏకాదశ మహాన్యాస పూర్వక రుద్రాబి .షేకములు, బిళ్వ అర్చనలు, మంగళ హారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన న్నప్రసాద వితరణ, గుడి ేసవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధను ంజ యశ ర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డితోపాటు ధర్మకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బనకచర్ల ను అడ్డుకుంటాం మంత్రి కోమటిరెడ్డి

*మిర్యాలగూడ. జూన్ 9 ప్రభాతవార్త*



న్యాయ పద్ధతి లో నైనాబనకచర్ల నిర్మాణాన్ని అడ్డుకుంటాం అని తెలంగాణ రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారంమిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు. గోదావరి పై బనకచర్ల ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో కట్టనివ్వమనిఅవసరం అయితే బనకచర్ల ప్రాజెక్టుపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం అన్నారు. సీఎం చంద్రబాబు అడ్డు వచ్చినా బన్కచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకొని తీరుతాం అన్నారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం లో కమిషన్ లు తిన్న నాయకులు గోస్ కమిషన్ ముందు తిరుగుతూ హరీష్ సైతం అబద్ధాలు చెబుతున్నాడన్నారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎన్నో అక్రమాలకు పాల్పడ్డాడనిఆరు లక్షల కోట్ల అప్పులు చేసి అప్పుల తెలంగాణగా మార్చాడు. కెసిఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయని సొంతబిడ్డే చెబుతున్నాకెసిఆర్ కు జ్ఞానోదయం కలగట్లేదన్నారు. రాబోయే ఐదేళ్ల కాలంలో ఐదు లక్షల ఇండ్లు పూర్తి చేసి తీరుతాము అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాను కేసీఆర్ ఎండబెట్టారనితాను మంత్రి అయ్యాక ఉమ్మడి నల్గొండ జిల్లాకు 1600 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు, చెప్పనివి కూడా చేస్తుందన్నారు. సమావేశం లో ఎమ్మెల్యే బత్తుల లక్ష ్మ రెడ్డి. ఎమ్మెల్సీ శంకర్ నాయక్ ఉన్నారు

# ప్రమాదాల నివారణకు ఫ్లైఓవర్ తప్పనిసరి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 9*

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టి ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా చూడాలని డిమాండన చేస్తూ సోమవారం నార్కట్పల్లి మండలం అద్దంకి జాతీయ రహదారిపై ఎల్లారెడ్డిగూడెం అఖిలపక్ష నాయకులు రాస్తారోకో నిర్వహించారుచెర్వుగట్టుకు ఆర్చివద్ద నిత్యం చోటుచేసుకుంటున్న ప్రమాదాల దృష్ట్యా కార్యక్రమాన్ని నిర్వహించి అధికారుల నిర్లక్ష్యం పట్ల తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా అఖిలపక్ష సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రముఖ దేవాలయమైనటువంటి చెరువుగట్టుకు నిత్యం వచ్చేటటువంటి భక్తులు అనేకమంది ఇక్కడ యాక్సిడెంట్ కు గురై చనిపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డిగూడెం జాతీయ రహదారి వెంట ఉన్నటువంటి రోడ్డు వైపున తరచూ ఆక్సిడెంట్ కు గురై భక్తులతో పాటు గ్రామస్తులు చనిపోతున్నారని వాపోయారు. గత వారం రోజుల వ్యవధిలోనే గ్రామానికి చెందిన పలువురుకి యాక్సిడెంట్ కావడంతో పాటు ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు ఎంతో గంభీరమైనటువంటి ఈ సమస్యను పరిష్కరించడానికి ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని లేదంటే ప్రజల ప్రాణాలు కాపాడడానికి ఆందోళనలు చేపడతామని అన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన తెలంగాణ ఐసెట్ 2025




*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 9*

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నల్లగొండ ఆధ్వర్యంలో, తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆదేశానుసారం రెండు రోజులపాటు నిర్వహించిన కంప్యూటర్ ఆధారిత తెలంగాణ ఐసెట్ 2025 ప్రశాంతంగా ముగిసింది. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 96 పరీక్ష కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు, 71,746 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 64938 (90.51 ) మంది అభ్యర్థులు హాజరయ్యారు. తొలిరోజు తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి వైస్ చైర్మన్లు ఆచార్య ఇటికాల పురుషోత్తం, ఆచార్య మహమూద్, సెక్రెటరీ ఆచార్య శ్రీరామ్ వెంకటేశులు హాజరై ప్రశ్నాపత్రాల సెట్ ను విడుదల చేశారు. రెండవ రోజు సెట్ చైర్మన్ మరియు కన్వీనర్ ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మరియు ఆచార్య అల్వాల రవిలు విడుదల చేశారు. ఎంజియూ పై విశ్వాసంతో సెట్ నిర్వహణ బాధ్యతలు అప్పగించినప్పటి నుండి మెరుగైన పద్ధతుల్లో సాంకేతికతను జోడించి పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు చేసిన కృషిని చైర్మన్ అభినందించారు. అభ్యర్థులకు సెంటర్ నావిగేషన్ క్యూఆర్ కోడ్, దివ్యాంగులకు మరియు ఉర్దూ మీడియం అభ్యర్థులకు ఐచ్ఛిక పరీక్ష కేంద్రాల ఎంపిక, పరీక్ష నిర్వహణలో పారదర్శకత కోసం అభ్యర్థుల యొక్క ప్రతి వివరాన్ని నమోదు చేయడంలో గతంలో కన్నా మెరుగైన సాంకేతికతను టి సి ఎస్ నిపుణులు అందించినట్టు కన్వీనర్ ఆచార్య అలువాల రవి తెలిపారు.

### భూ భారతి సదస్సులు పకడ్బందీగా నిర్వహించాలి

*జనగామ టౌన్, జూన్ 9 ప్రభాతవార్త :*

ఈ నెల మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న భూభారతి సదస్సులు రైతులకు అర్థం అయ్యే రీతిలో పకడ్బందీగా నిర్వహించాలని సీఎంఆర్ఓ ప్రాజెక్ట్ సిసిఎల్ఏ సెక్రటరీ మంద మకరందు అధికారులను ఆదేశించారు. సోమవారం జనగామ మండలం యశ్వంత్ పూర్‌లోని పాఠశాలలో ఏర్పాటుచేసిన భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహణతీరును సెక్రెటరీ ఆర్డీవో గోపిరామ్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడారు. భూభారతి చట్టం తీసుకొచ్చింది రైతుల కొరకేనని రైతులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. దరఖాస్తులను పరిశీలిస్తూ తెలియనివి ఉంటే అధికారులను అడిగి తెలుసుకోవాలని పొరపాట్లు చేయరాదన్నారు. భూభారతిలో రైతుల ప్రతీ ఒక్క సమస్య పరిష్కరించడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరామ్ తాసిల్దార్ హుస్సేన్ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో పర్యటించిన శిక్షణ ఐఏఎస్ అధికారులు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లాలో శిక్షణ ఐ.ఏ.ఎస్. అధికారుల బృందం ఉషా నేతృత్వంలో కొయ్యాడ ప్రణయ్, సౌరబ్‌శర్మ, హరీష్‌చౌదరి, క్యారలీన్, సలోనిలు సోమవారం కలెక్టర్ కార్యాలయంకు చేరుకోగా అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌కుమార్‌లు స్వాగతించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సమావేశమై జిల్లా ప్రధాన్యతాంశాలపై చర్చించారు. అనంతరం జనగామ మండలంలోని పెంబర్తి కో-అపరేటివ్ సొసైటీ కార్యకలాపాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వస్తువులను పరిశీలించారు. అదేవిధంగా రఘునాథపల్లిలోని కన్యకపరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించి ఆలయ విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. వీరివెంట లైజన్ అధికారులుగా జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర, జిల్లా బిసి అభివృద్ధి అధికారి రవీందర్‌లు ఉన్నారు.

### హెల్తీ అండ్ హైజిన్ కుకింగ్‌పై రెండురోజుల శిక్షణ

*జనగామ రూరల్, జూన్ 9 ప్రభాతవార్త :*

కేజీబీవీ జిల్లా స్థాయి హెల్తీ అండ్ హైజిన్ కుకింగ్‌పై జిల్లాస్థాయి రెండు రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం జీసీడీఓ గౌసియా బేగం, ఏఎంఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జనగామ మండలం చౌడారం కేజీబీవీలో నిర్వహించారు. ఈసందర్భంగా హెల్తీ అండ్ హైజిన్ వంట తయారీకి కివెన్ ఎస్‌ఓపి పాటిస్తూ కొత్త మెనూ ప్రకారం వివిధ రకాల వంటకాలను ఏ విధంగా తయారు చేయాలో, ఎలాంటి శుభ్రత ప్రమాణాలు పాటించాలి అని స్టేట్ లెవెల్‌లో శిక్షణపొందిన డిఆర్పిల ద్వారా వంట మనుషులకు శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోండా, వడ, పొంగల్, ఎగ్‌బజ్జి, ఆనియన్ పకోడా, టమోటా చట్నీ, పల్లి చట్నీ, కోకోనట్ చట్నీ, కంద గ్రేవీ కర్రీ పప్పు, బాయిల్డ్ ఎగ్, కర్రీ మొదలగునవి పోషకాలు లోపించకుండా ఏ విధంగా తయారు చేయాలో శిక్షణ అందించారు.

## ప్రమాదాల నివారణకు ఫ్లైఓవర్ తప్పనిసరి




*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 9*

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టి ప్రజలు ప్రాణాలు కోల్పోకుండా చూడాలని డిమాండు చేస్తూ సోమవారం నార్కట్పల్లి మండలం అద్దంకి జాతీయ రహదారిపై ఎల్లారెడ్డిగూడెం అఖిలపక్ష నాయకులు రాస్తారోకో నిర్వహించారుచెర్వుగట్టుకు అర్చివద్ద నిత్యం పోటుచేసుకుంటున్న ప్రమాదాల దృష్ట్యా కార్యక్రమాన్ని నిర్వహించి అధికారుల నిర్లక్ష్యం పట్ల తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా అ ఖిలపక్ష సంఘం నాయకులు మాట్లాడుతూ జిల్లాలోని ప్రముఖ దేవాలయమైనటువంటి చెరువుగట్టుకు నిత్యం వచ్చేటువంటి భక్తులు అనేకమంది ఇక్కడ యాక్సిడెంట్ కు గురై చనిపోతున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎల్లారెడ్డిగూడెం జాతీయ రహదారి వెంట ఉన్నటువంటి రోడ్డు వైపున తరచూ ఆక్సిడెంట్ కు గురై భక్తులతో పాటు గ్రామస్తులు చనిపోతున్నారని వాపోయారు. గత వారం రోజుల వ్యవధిలోనే గ్రామానికి చెందిన పలువురుకి యాక్సిడెంట్ కావడంతో పాటు ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. వెంటనే సంబంధిత అధికారులు ఎంతో గంభీరమైనటువంటి ఈ సమస్యను పరిష్కరించడానికి ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని లేదంటే ప్రజల ప్రాణాలు కాపాడడానికి ఆందోళనలు చేపడతామని అన్నారు.

## సామాజిక తనిఖీపై ప్రజావేదిక



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త జూన్ 9*

నార్కట్పల్లి మండలంలో 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను సోమవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. నివేదికను మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ఉమేష్ వివరిస్తూ మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి నాలుగు కోట్ల పది లక్షల రూపాయలు ఖర్చు చేశామని తెలిపారు. సామాజిక బృందం వారు పది రోజులపాటు గ్రామాలలో పర్యటించి ఉపాధి హామీ పనుల అమలు తీరుపై సమీక్షించారని ఆయన నివేదించారు. ఈ కార్యక్రమంలో న సైడింగ్ ఆఫీసర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీ అమల్లో ఎటువంటి పొరపాట్లు జరగకుండా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా కూలీలకు వంద రోజుల పని ఒక ఆర్థిక సంవత్సరంలో చూపించవలెనని చెప్పడం జరిగింది. డివిఓ వేణుగోపాల్ రావు, ఏవిఓ గౌతమి, ఎంపీడీవో ఉమేష్, ఎంపీ ఓ సుధాకర్, ఏపీ ఓ యాదయ్య, ఈసిడి రాంబాబు, క్లస్టర్ టి ఏ శివ, వివిధ గ్రామాల సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు, హాజరయ్యారు.

## మంత్రి అడ్లూరిని కలిసిన పరశురామ్

*జనగామ, జూన్ 9 ప్రభాతవార్త :*



తెలంగాణ మంత్రిగా అడ్లూరి లక్ష్మణ్ మాదిగను నియమించడం శుభపరిణామంఅని కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా. జేరిపోతుల పరశురామ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ మినిస్టర్ కోటర్స్‌లో అడ్లూరి లక్ష్మణ్ ను కలిసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫోటోకరెన్సీపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల ఆశాజ్యోతి ధర్మపురి శాసనసభ్యులు సభ్యులు అంబేద్కర్ వాది అడ్లూరి లక్ష్మణ్ అని కొనియాడారు. కార్యక్రమంలో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ ఉపాధ్యక్షులు బొల్లి స్వామి, గ్యాదరి యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల దీర్ఘకాలిక పెండింగ్ సమస్యలు పరిష్కరించాలి



*హుజూర్‌నగర్ రూరల్, జూన్ 09 ,ప్రభాతవార్త*

:పంచాయితీ సెక్రటరీలు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శు ల ఆధ్వర్యంలో ఇంచార్జి ఎంపీడీవో లావణ్యకు కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీల నిర్వహణలో భాగంగా ట్రాక్టర్ డీజీల్, త్రాగునీరు , వీధిదీపాల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ ఖర్చులకు ప్రతి నెల గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయితీలకు సంబంధించిన ఐఎఫ్ఎంఐఎస్ ట్రెజరీ యందు పెండింగ్లో ఉన్న చెక్కులను వెంటనే క్లియర్ చేయాలని కోరారు. గత కొంతకాలంగా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో అవసరమైన సామాగ్రిని దుకాణాలలో అప్పుచేసి తెస్తున్నామని వాటిబిల్లులు చెల్లించకపోవడంతో సామాగ్రి ఇవ్వడము లేదని వాపోయారు. ప్రతి నెల నిర్వహణ ఖర్చుల నిధులు మంజూరు చేయకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు తెలిపారు. దీంతో తమ సొంత డబ్బులు ఖర్చు చేసి గ్రామపంచాయతీ విధులను నిర్వర్తిస్తున్నట్టు వారు పేర్కొన్నారు . రోజురోజుకు గ్రామపంచాయతీల పరిస్థితి ఇబ్బందికరంగా మారుతుందని ఆందోళనవ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే రోజువారి నిర్వహణ ఖర్చులను వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ బిల్లులను కూడా తక్షణమే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఇకనుంచి గ్రామ పంచాయతీల పరిధిలో ఆర్థికపరమైన విధులను నిర్వహించే పరిస్థితిలో తాము లేమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ నిజామాబాద్ జిల్లాల్లో ఆన్లైన్ ఆధర్ విషయంలో పంచాయతీ కార్యదర్శులకు అందించిన మెమోలను ఉపసంహరించుకోవాలని వారి డిమాండ్ చేశారు. వీటితోపాటు పంచాయతీ కార్యదర్శులకు సంబంధించిన అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే వాటిని పరిష్కరించి అవసరమైన నిధులను మంజూరు చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మండలంలోని పంచాయతీ కార్యదర్శులు గిరిజ కుమారి ,చంటి ,ప్రవీణ్ ,సైదులు ,రేణుక,పద్మ ,సోనీర్ ,మోలానా ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలు, కళ్యాణ లక్ష్మీ ,షాధి ముబారక్ చెక్కులు పంపిణీ



*.యాదగిరిగుట్ట జూన్ 9 ప్రభాతవార్త:*

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం, పట్టణంలోని



ఎమ్మార్వో కార్యాలయంలో సోమవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేతుల మీదుగా లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను పంపిణీ చేసారు. యాదగిరిగుట్ట మండలంలో,పట్టణంలో 173 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మీ చెక్కులను,, 490 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను బీర్ల అయిలయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.